# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 31, జులై 2024 | 16 పేజీలు




# రాజన్నకు అగ్గిపెట్టెలో ఇమిడే శాలువా, చీర బహుకరణ



వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికుడు నల్ల విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా నల్ల విజయ్ కుమార్ అగ్గిపెట్టెలో ఇమిడే శాలువా, చీరను తాను స్వయంగా నేసి శ్రీ రాజరాజేశ్వర స్వామి, శ్రీ రాజారాజేశ్వరీ అమ్మవారికి బహుకరించారు. ఈ మేరకు ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డికి అందించారు. ఆలయ అర్చకులు నేత కార్మికుడు నల్ల విజయ్ కుమార్ దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట ఈఓ సిసి ఎడ్ల శివ శ్రీనివాస్ రెడ్డి తదితరులటున్నారు.

## వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ

### లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణమాఫీ పూర్తి

### రెండవ విడతలో 6 లక్షల 40 వేల మంది రైతులకు

### 6,190 కోట్ల రుణమాఫీ సొమ్ము విడుదల

### ఆధార్ ప్రమాణికంగానే రైతు రుణమాఫీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2 లో..



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జరిగిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందని,లక్షన్నర వరకు రుణాలు ఉన్నరైతుల ఖాతాలలో నిధులు జమ చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.























# వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ





**మొదటి పేజి తరువాయి...**

సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జరిగిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుండి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేంధర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారాపాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ అని నిరూపించేందుకు రైతు రుణమాఫీ కార్యక్రమంలో మలి విడత కింద 1,50,000 వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ రైతులకు 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. ఆగస్టు నెలలో రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీ పూర్తిచేసి రైతులకు రుణ విముక్తి కల్పిస్తామని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు రైతులకు కూడా ఆగస్టు మాసంలో రుణాలు నుంచి స్వేఛ్ఛ వస్తుందని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశ చరిత్రలో 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ దేశంలో ఏ ఇతర రాష్ట్రం చేయలేదని, తెలంగాణ మాత్రమే భారీ ఎత్తున రైతులకు రుణాలు మాఫీ చేస్తుందని సిఎం పేర్కొన్నారు. రెండవ విడతలో రైతు రుణమాఫీ జరిగిన లబ్దిదారుల బ్యాంకు రుణాలను రెన్యూవల్ చేసుకొని రుణమాఫీ సొమ్మును వారి సేవింగ్స్ ఖాతాలలో జమ చేయాలని, దీనికోస బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాణి, జిల్లా సహకార అధికారి రఘువరన్, ఎల్డీఎం రాం కుమార్, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు రైతులు ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ ఉండాలి





**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో వాల్ పెయింటింగ్స్‌ను తిలకించారు. పెయింటింగ్ చాలా చక్కగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అధికారులకు సూచించారు. మారిన సిలబస్ దృష్ట్యా ఆటపాటలు, టీచింగ్, లెర్నింగ్ కాన్సెప్ట్‌తో వాల్ పెయింటింగ్స్ వేయించాలని పేర్కొన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలు మొత్తం మార్చాలని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రావుపై కేసు నమోదు

**- ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో..తేల్చాలి..? యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నాగర్జున పాలడెయిరీ అధినేత పుల్లూరి ప్రభాకర్‌రావుపై మంగళవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రభాకర్‌రావుపై హుజురాబాద్ పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ మాట్లాడుతూ పుల్లూరి ప్రభాకర్‌రావుకు ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో విచారణ చేసి, పోలీసులు తేటతెల్లం చేయాలి.. డబ్బులు అడిగిన వ్యక్తి.. ఏ స్థాయివారైన విడిచిపెట్టరాదని సంపత్ డిమాండ్ చేసారు. గత వారం రోజుల క్రితం నాగార్జున పాలడెయిరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్‌రావుకు ఎవరో అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి, నేను సంపత్ అనుచరుడినని, 15లక్షల రూపాయలు అడిగిన విషయాన్ని ఎవరో తేల్చాలని, దీని వెనుక ఉన్న ప్రతిపక్ష రాజకీయ నాయకుల కుట్రలు బహిర్గతం కావాలని, సంపత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను డబ్బులు అడిగానని వస్తున్న వార్తలను ఆయన పూర్తిగా ఖండించారు. వాటిలో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఆనాటి రాజకీయ నాయకుడు ఈటల రాజేందర్ అక్రమ ఆస్తులపై ప్రశ్నించినందుకు తనపై అనేక అక్రమ కేసులు పెట్టి, 62రోజులు తనను, తన అనుచరులను జైలులో పెట్టిన విషయం సంపత్ గుర్తు చేసారు. ఇప్పుడు అదే తరహాలో కొన్ని రాజకీయ శక్తులు కుట్రలు పొందుతూ, ప్రస్తుతం నాగార్జున పాలడెయిరీలో కార్మికులకు అన్యాయం జరుగుతుందని, డెయిరీ కార్మికులకు న్యాయం చేయాలని, డెయిరీ పాలలో పాలపౌడర్ కలుపుతున్నారని, ప్రజాస్వామ్యబద్దంగా అధికార యంత్రాగానికి ఫిర్యాదు చేస్తే.. నాపై కుట్రలు చేసి, ఒక వ్యక్తి నా అనుచరుడు 15లక్షలు అడుగుతున్నారని, ఒక ఆడియో రిలీజ్ చేసి, దొరలు మరోమారు దళితులను అనగదొక్కుతున్నారని, తాను ప్రశ్నించడమే నేరమైతే..? ప్రశ్నించిన ప్రతిసారి, మాపై అక్రమ కేసులు పెడితే ఈ ప్రజాస్వామ్యంలో మా దళితుల ఉనికి ప్రశ్నార్ధాకం అవుతుందని సంపత్ ఆవేదన వ్యక్తం చేసారు. దళితులను కాపాడవల్సిన చట్టాలే.. దళితులను నేరస్తులను చేస్తే.. ఈ సమాజంలో.. ప్రజాస్వామ్యం ఉన్నట్లా..? లేనట్లా..? అని సంపత్ సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైన నాగార్జున డెయిరీ పుల్లూరి ప్రభాకర్‌రావుకు ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో తేల్చాలని, ఈ కుట్రలోని భాగస్వామ్యులందరూ బయటకు రావాలని, నా అనుచరుడే డబ్బులు అడిగి ఉంటే.. నాపై కూడా కేసు నమోదు చేయాలని, సంపత్ స్పష్టం చేసారు. లేనిపక్షంలో నాగార్జున డెయిరీ చైర్మన్ ప్రభాకర్‌రావు కుట్ర చేసి ఉంటే.. తనపై కేసు నమోదు చేయాలని సంపత్ డిమాండ్ చేసారు. పూర్తి స్థాయిలో పోలీసులు విచారణ జరిపి, నిజానిజాలు తేల్చాలని ఆయన డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళితులను మరోమారు అనగదొక్కడానికి ప్రతిపక్ష రాజకీయ పార్టీలలోని కొంతమంది సంపన్నులైన పెద్దలు మరోమారు తనను అనగదొక్కడానికి హైద్రాబాద్ నుండి హుజురాబాద్ దాక, రాజకీయంగా పావులు కదుపుతున్నారని, కొద్ది రోజుల్లోనే ఆ కుట్రలను భగ్నం చేస్తామని, ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని సంపత్ తేల్చిచెప్పారు.



# పోలీసులు అదుపులోకి తీసుకున్న ముగ్గురు మావోయిస్టులను తక్షణమే కోర్టులో హాజరుపర్చాలి

**మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్.. వారికి ఏం జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నిరాయుదులైన ముగ్గురు మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకుని, దాచిపెట్టి చిత్రహింసలకు గురిచేస్తున్నారని, వారిని ఎన్‌కౌంటర్ చేసే ప్రయత్నం చేస్తున్నారని, తక్షణమే వారిని కోర్టులో హాజరుపర్చాలని జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ మావోయిస్టు కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ మంగళవారం విలేకరులకు పంపిన ఒక లేఖలో డిమాండ్ చేసారు. ఏటునాగారం, మహాదేవపూర్ దళానికి చెందిన నిరాయుదులైన ముగ్గురు మావోయిస్టు సభ్యులను పోలీసులు పట్టుకుని చిత్రహింసలకు గురిచేస్తున్నారని, వారిని చంపి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నారని వెంకటేష్ తన లేఖలో ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పోలీసులు సోమవారం జైసింగ్, రమేష్‌లను మంగళవారం నాడు సుక్కిని పట్టుకుని కనపడకుండా రహస్య ప్రదేశంలో దాచిపెట్టి, చంపడానికి చూస్తున్నారని, అరెస్టు చేసిన వారిని 24గంటల్లో కోర్టులో హాజరుపర్చాలని వెంకటేష్ తన లేఖలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వారికి ఎలాంటి ప్రాణాహానీ జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక నాయకులే బాధ్యత వహించాలని వెంకటేష్ పేర్కొన్నారు. ఈ అక్రమ అరెస్టులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్దిజీవులు వ్యతిరేకించండి అంటూ వెంకటేష్ తన లేఖలో పిలుపునిచ్చారు. మావోయిస్టుల అరెస్టుతో సంస్మారణ వారోత్సవాలలో ఒక్కసారిగా విఘాతం ఏర్పడింది.

# గోదావరిఖనిలో జాతీయ స్థాయి కళోత్సవాలు

**- కోల్‌బెల్ట్ ఏరియా కళాకారుల ప్రోత్సాహమే ముఖ్య ఉద్దేశ్యం**
**- వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన ప్రముఖులకు అందజేత**
**- తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పురస్కారాల ప్రదానం**
**- విలేకరుల సమావేశంలో ప్రకటించిన కె.స్వామి, మేజిక్ రాజా**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రాంతంలో ఆరు జిల్లాలలో విస్తరించి ఉన్న సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాకు చెందిన ప్రముఖ సీనియర్ కళాకారులతోపాటు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన సీనియర్‌లను గుర్తించి, పురస్కారాలు అందజేస్తారని తారా ఆర్ట్స్ అకాడమీ పక్షాన సీనియర్ కళాకారులు కె.స్వామి, మ్యాజిక్ రాజా తెలిపారు. ఈ మేరకు తారా ఆర్ట్స్ అకాడమీ పక్షాన వారు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, కార్యక్రమ వివరాలు తెలిపారు. గోదావరిఖని పట్టణానికి చెందిన ఒక కళాకారుడు సంకె రాజేష్ అనే యువ కళాకారుడు హైదరాబాద్‌లో స్థిరపడి తారా ఆర్ట్స్ అకాడమీ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, గత ఎనిమిది సంవత్సరాల కాలంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కళాకారులతోపాటు వివిధ ప్రముఖ రంగాలలో ప్రతిభను ప్రదర్శించిన సీనియర్ కళాకారులను గుర్తించి, వారికి సంస్థ పక్షాన అవార్డులు, పురస్కారాలు ఇచ్చి ప్రోత్సహిస్తుందని వారు తెలిపారు. తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ఆధ్వర్యంలో ఆగస్టు నెల 10, 11వ తేదీలలో గోదావరిఖని కేంద్రంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని, కొత్తగూడెం, మణుగూర్, ఇల్లందు, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, గోలేటి తదితర ప్రాంతాలలో సింగరేణి కార్మికులు, కళాకారులు గానే కాకుండా సాహిత్యం, కథ రచనలు, జానపద కళలు, పాత్రికేయ రంగాలతోపాటు ఇతర ముఖ్యమైన రంగాలలో ఆరితేరిన వారికి సేవా ధృక్పథంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవజ్ఞులైన ప్రతిభావంతులైన వారిని గుర్తించి, వారికి నల్ల వజ్రం అనే బిరుదుతో సత్కరించాలని తమ అకాడమీ నిర్ణయించినట్లు వారు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కళా ఉత్సవాలను కళాకారులు, ఔత్సాహికులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే కళాభిమానులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఈ జాతీయ కళా ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కళాకారులచే కళోత్సవాల కార్యవర్గం సభ్యులు దామెర శంకర్, దయా నర్సింగ్, పోతుల చంద్రపాల్, చీకటి అంజన్న, సీనియర్ కళాకారులు కోండ్ర రాధాకృష్ణ, కాసిపేట రాజమౌళి, కనకం రమణయ్య, సోగాల వెంకటి, మేకప్ అంజయ్య, ఇనుముల రాజమౌళి, మ్యాజిక్ హరి, శ్రీధర్ యాదవ్ తదితరులతోపాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై అత్యాచారం నిందితునికి

# 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**రూ.5000 జరిమానా**

**బాధిత మైనర్ బాలికకు రూ.3 లక్షల రూపాయలు పరిహారం**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి అత్యాచారం చేసిన రమేష్ అనే నిందితుడికి న్యాయమూర్తి నీలిమ 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 5 వేల జరిమానా బాధితురాలికి మూడు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని తీర్పు చెప్పింది.జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోనికి చెందిన 4 సంవత్సరాల మైనర్ బాలిక తన ఇంటి దగ్గరలో గల కిరాణం షాప్‌లో తన్న అన్నతో కలిసి తినుబండారాలను కొనుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన నిందితుడు కండ్లే రమేష్ బాబు వయస్సు 32 సంవత్సరాలు అనే వ్యక్తి మైనర్ బాలిక అన్నను కిరాణం షాప్‌లోకి వెళ్లి టమాటాలు కొనుకొన్ని రమ్మని పంపించి మైనర్ బాలికను ఇంట్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేయగా మైనర్ బాలిక అరుపులు విని అక్కడికి వచ్చిన మైనర్ బాలిక అరుపులు విని అక్కడికి వచ్చిన మైనర్ బాలిక అన్న ఆయొక్క సంఘటన చూసి అరవగా పక్కన ఉన్న వారందరూ వచ్చేసరికి నిందితుడైన రమేష్‌బాబు పారిపోవడం జరిగింది.బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్సై సతీష్ కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు రాజేష్,కృష్ణకుమార్ కేసును విచారించడం జరిగింది.నేరం రుజువు కాగా నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష,5 వేల జరిమానా,బాదిత బాలికలకు 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు.ఈ కేస్‌లో పిపి మల్లికార్జున్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌గా సిఐలు,రాజేష్,కృష్ణకుమార్,ఎస్సై సతీష్,సిఎమ్ఎస్ ఎస్సై రాజునాయక్,కోర్టు కానిస్టేబుల్ నరేష్,సిఎమ్ఎస్ కానిస్టేబుల్స్ కిరణ్,రాజు,మమతలు నిందితునికి శిక్షపడడంలో గౌరవ కోరుట్కఉ సాక్షాదారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది.పై కేసులో నిందితునికి శిక్షపడడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

# పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరం

**- శాంతి భద్రతలకుసహకరించాలి**

**- మంథని సిఐ రాజు గౌడ్**

*ముత్తారం, ప్రభాతవార్త.*

పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని, ప్రజలు సహకరించినప్పుడే శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షించగలుగుతారని మంథని సిఐ రాజు గౌడ్ అన్నారు. ముత్తారం మండలం కాసర్ల గడ్డ చౌరస్తాలో మంగళవారం ఆయన ప్రజలను కలిసి మాట్లాడారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను ఆచరిస్తూనే శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కొంత కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు. అక్రమ దందాలకు పాల్పడితే చట్టపరంగా చర్యేలు తప్పవని హెచ్చరించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు అయి య జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సన్మార్గంలో నడిచి భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. సిసి కెమరాల ఏర్పాటు నేరాలు నియంత్రించవచ్చని, గ్రామాల్లో ప్రదాన కూడళ్ల వద్ద సిసి కెమరాల ఏర్పాటుకు సహకరించాలని అన్నారు. అంతేగాకుండా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత లింక్‌లు, ఓటిపిలను ఎవరికి చెప్పవద్దని సూచించారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# దేవాలయాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**- రూ.వెయ్యి, దొంగతనానికి ఉపయోగించిన రాడ్ స్వాధీనం**

**- వివరాలను వెల్లడించిన సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

*ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.*

దేవాలయాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు ఎల్లారెడ్డిపేట పోలీసులు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడ్ గ్రామానికి చెందిన బుద్దుల యుగేందర్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి వెయ్యి రూపాయలు, దొంగతనానికి ఉపయోగించిన రాడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యుగేందర్ కూలీ పనితోపాటు వ్యాన్‌పై క్లీనర్‌గా పని చేసేవాడని, మద్యానికి బానిసై జల్సాలకు అలవాటు పడి వృథాగా డబ్బులు ఖర్చు చేసేవాడని, అతని జల్సాలకు డబ్బులు సరిపడక ఎలాగైనా డబ్బులు సంపాదించాలని దొంగతనాలకు అలవాటు పడి 2010 నుంచి 2018 వరకు కరీంనగర్ పట్టణ పరిధిలో వివిధ దొంగతనాలు చేయగా, పోలీసు వారు పట్టుకొని జైలుకు తరలించినట్లు తెలిపారు. జైలు నుంచి వచ్చిన తరువాత ఈ నెల 26న గోరింటాక గ్రామ శివారులో గల సాయిబాబా గుడిలో, అదే రోజు రాత్రి బొప్పాపూర్ గ్రామ శివారులో గల ఎల్లమ్మ గుడి, అదే రోజు రాత్రి బొప్పాపూర్ గ్రామ శివారులో గల పెద్దమ్మ గుడిలో దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. దొంగతనాలపై కేసు నమోదు చేసుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంతో సిసి కెమరాల ఆధారంగా నిందితున్ని ఎల్లారెడ్డిపేట్ బస్టాండ్‌లో అదుపులోకి తీసుకొని అరెస్‌ట చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసును త్వరితగతిన చేధించిన సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, క్లూస్ టీం ఎఎస్ఐ శరత్, సిబ్బంది బాబయ్య, రాజేందర్, శ్రీనివాస్‌లను డీఎస్పీ అభినందించారు. డీఎస్పీ వెంట సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్

*చందుర్తి, ప్రభాతవార్త.*

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఛలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన గ్రామ పంచాయతీ కార్మికులను, ఆశా కార్యకర్తలను మంగళవారం ముందస్తుగా చందుర్తి పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. సోమవారం మధ్యాహ్నం సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ సభకు వెళ్తున్న కార్మికులను అరెస్ట్ చేయడం శోచనీయమని అన్నారు. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉండగా, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి నేడు తుంగలో తొక్కిందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీ పంచాయతీ కార్మికుల సమస్యలను లేవనెత్తి పరిష్కరించాలని అన్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## కారోబార్‌ల ముందస్తు అరెస్టు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్నారన్న ముందస్తు సమాచారం తెలుసుకొని బీర్‌పూర్ మండల పోలీసులు గ్రామ పంచాయతీ సిబ్బంది నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌ను తరలించారు.అరెస్టు కాబడిన వారిలో అధ్యక్షుడు బెతి లక్ష్మణ్,ప్రదాన కార్యదర్శి మ్యాడ గంగారెడ్డి,కోశాధికారి వికాస్ నదిమ్ ఉన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

రామగుండం ట్రాఫిక్ సిఐ పి.రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో తనిఖీలలో పట్టుబడిన 11 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు మంగళవారం హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి 22వేల రూపాయల జరిమానా విధించినట్లు రెండవ సారి పట్టుబడిన బామిని భారత్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా జైలుకు అనంతం అతన్ని తరలించినట్లు సిఐ తెలిపారు.

## పంచాయతీ కార్మికులు అరెస్ట్

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

తమ సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి సోమవారం రాత్రి ఎలిగేడు మండలంలోని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యాక్షుడు ఇరుగురాల లక్ష్మణ్,శ్రీనివాస్,రమేష్‌లను అరెస్టు చేసి జూలపల్లి పోలీస్ స్టేషనుకు తరలించారు. మంగళవారం ఉదయం వదిలిపెట్టినట్టు జూలపల్లి ఎస్సై శ్రీధర్ తెలిపారు.






# సిహెచ్ఓ శంకర్ రెడ్డికి ఘనంగా పదవి విరమణ సన్మాన మహోత్సవం

జమ్మికుంట, ప్రభాత వార్త:

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి మంగళవారం పదవి విరమణ పొందుతున్న శ్రీరెడ్డి శంకర్ రెడ్డిని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైద్యాధికారి సన జవేరియా మాట్లాడుతూ... యాదృచ్ఛికంగా శంకర్ రెడ్డి మొదటి పోస్టింగ్ ఎంపిహెచ్ఏ గా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభమై మళ్ళీ ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ గా పదవి విరమణ పొందడం చాలా అరుదని, జమ్మికుంట ఉమ్మడి మండలంలో దాదాపు 27 సంవత్సరాలు విధులు నిర్వర్తించారని అతని సేవలను కొనియాడారు. ఈ పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా, ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, వైద్యులు ఫర్హానుద్దీన్, కార్తీక్, మహోన్నత, హిమబిందు, సంధ్యారాణి, ప్రభుత్వ సివిల్ హాస్పటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కరీంనగర్ శ్రీమాన్, రంగారెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పంజాల ప్రతాప్ గౌడ్, డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, స్వరూప, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# నిర్భంధాలు, అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను, కార్మిక నాయకులను ముందస్తుగా వీణవంక పోలీసులు స్టేషన్‌లో అరెస్టు చేయడం సరికాదని సిఐటియు అనుబంధం నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ... నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులందరిని పిఆర్‌సి పరిధిలోకి తీసుకురావాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కార సాధనకై ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం తరలి వెళ్తున్న సందర్భంలో ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సమస్యల పరిష్కారం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపి యూనియన్ జిల్లా మెంబర్ కండే సదయ్య, జిల్లా మెంబర్ కదం కిషన్ రావు, మండల ప్రెసిడెంట్ మహంకాళి కొమురయ్య, మండల కో కన్వీనర్ దాసారపు వెంకటేష్, అంబాల సదయ్య, జిపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళా కూలీలకు రెయిన్ కోట్ల పంపిణీ

పాలకుర్తి, ప్రభాత వార్త:

మండలంలోని బసంత్ నగర్, పాలకుర్తి, ఈసాల తక్కలపల్లి, గుడిపల్లి, జయ్యారం గ్రామాలకు చెందిన మహిళా వ్యవసాయ కూలీలకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ సతీమణి రెయిన్ కోట్లను అందజేశారు. గత కొన్ని రోజుల నుండి ఆమె మండలంలో తనదైన గుర్తింపు కొరకు పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇటీవల కుట్టు మిషన్ల పంపిణీ, మెడికల్ క్యాంపులు తో పాటు తాజాగా కూలీలకు రెయిన్ కోట్లు అందజేసి కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం పై గ్రామాలలో పొలాల్లో పనిచేస్తున్న కూలీల చెంతకు వెళ్ళి వారందరికి రెయిన్ కోట్లు అందజేసి కాసేపు పొలంబాట పట్టారు. మహిళలతో కలిసి నాట్లు వేసే ప్రయత్నం చేశారు. కాసేపు వారితో సందడి చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ తో పాటు ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాచనపల్లి యూపిఎస్ పాఠశాలలో ఘనంగా తిథి భోజనం

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మాచనపల్లి యూపిఎస్ పాఠశాలో విద్యాశాఖ ఆదేశించిన ప్రకారంగా తిథి భోజనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల విద్యార్థులందరికి లడ్డు, ఖారా, అరటిపండ్లు భోజనంతో పాటు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరటిపండ్లు దాత ఏఏపి అధ్యక్షులు పర్లపల్లి సునీత రమేష్, లడ్డు కారా దాతలు నాగులపల్లి రమేష్, వేల్పుల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీరవెల్లి వేణుమాధవ్, ఉపాధ్యాయ బృందం ప్రవీణ్, ఆంజనేయులు, వేణుగోపాల్, నాగరాజు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కోరుట్ల వార్త



# మానుకోటలో ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన వ్యక్తి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



మానుకోటలో ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన వ్యక్తి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి అన్నారు. మంగళవారం జమ్మికుంటలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడిన వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. పదవులను సైతం లెక్కచేయకుండా రాష్ట్ర సాధన ధ్యేయంగా పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. కళ్ళల్లో పెప్పర్ స్ప్రే కొట్టిన కూడా ఏ మాత్రం వెనకడుగు వేయలేదన్నారు. అలాంటి వ్యక్తిత్వం ఉన్న మంత్రి పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందన్నారు. మంత్రి పై లేనిపోని విమర్శలు చేసి మీడియాలో హైలెట్ కావాలని కౌశిక్ రెడ్డి చూస్తున్నాడని అన్నారు. దళిత మహిళా మంత్రి అని చూడకుండా నిండు అసెంబ్లీలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం బాధకరమని అన్నారు.

# పోస్టల్ సేవల పై గ్రామాల్లో ప్రచారం

పాలకుర్తి, ప్రభాత వార్త:

మండలంలోని ఈశాలతక్కలపల్లిలో గోదావరిఖని సబ్ డివిజనల్ పోస్టల్ అధికారులు పోస్టల్ సేవలపై జనాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదావరిఖని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి కార్యక్రమానికి హాజరై పోస్టల్ డిపార్ట్‌మెంట్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఆర్‌డి, కిసాన్ వికాస్ పత్రి వంటి పలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోస్టుమాస్టర్ కన్నం ఓదెలు, సిబ్బంది సతీష్, రవీందర్ పాల్గొన్నారు.




# ప్రజల ఫిర్యాదులపై స్పందించాలి...

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

పోలీస్ సిబ్బంది డయల్ 100, 112 నంబర్లకు బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించా లని జయశంకర్ భూపా లపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ మంగళవారం డయల్ 100, 112 కాల్స్‌పై స్పందన, జిల్లా అధికారులు, సిబ్బంది పని తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి ఈ సందర్భంగా సూచ నలు చేశారు. ఫోన్‌కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని,స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో విజువల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని చెప్పారు. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ఎస్‌హెచ్‌ఓలు తప్పఇసరిగా సందర్శించాలని ఎస్పీ ఆదేశించారు.

## ఇండ్ల మధ్యలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్

### ఎటువంటి ప్రమాదం జరగకముందే రక్షణ కంచే ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో హనుమాన్ వాడలో ఇండ్ల మధ్యలో ట్రాన్స్ఫార్మర్ ఎటువంటి రక్షణ కంచే లేకుండా ప్రమాదకరంగా ఉందని చుట్టుప్రక్కల ప్రజలు తెలిపారు.వివరాల్లోకి వెళితే హనుమాన్‌వాడలోరైతుల మోటార్లకు ఇండ్లకు విద్యుత్ సరఫరా చేయడానికి



రెండు సంవత్సరాల ముందు ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేశారు.కానీ ఎలక్ట్రిక్ అధికారులు దాని చుట్టూ రక్షణ కంచే వేయడం మరిచారు.ట్రాన్స్ఫార్మర్ పైన ఉన్నప్పటికీ దాని చుట్టూ పరిసరాలలో పశువులు,చిన్న పిల్లలు దగ్గరికి వెళితే కరెంటు షాక్ తగిలే ప్రమాదం ఉందని వర్షాకాలం ఉన్నన్ని రోజులు భయం భయంగా ఉంటుందని చిన్నపిల్లలు,పశువులు అటుపక్క వెళ్లకుండా కాపాడడం చాలా ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు గడిచినా ఎందుకు ట్రాన్స్ఫర్మర్ చుట్టూ రక్షణ కంచే వేయలేదు అసలు సమస్య ఏంటి అని చుట్టు ప్రక్కల ఇండ్ల వారు ప్రశ్నిస్తున్నారు.చాలాచోట్ల విద్యుత్ షాక్‌గురై గేదెలు ఇతర జంతువులు మరణించిన వార్తలు వస్తున్న ఇలాంటి వాటి గురించి అధికారులు ఎందుకు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని పేర్కొంటున్నారు.ఎటువంటి ప్రమాదం జరగకముందే ఇప్పట కైనా ఎలక్ట్రిక్ అధికారులు ముందు జాగ్రత్త పడి చర్యలు తీసుకొని ట్రాన్స్ఫా ర్మర్ చుట్టూ కంచే వేయాలని చుట్టు ప్రక్కల ఇండ్ల ప్రజలు కోరుతున్నారు.

## ఆహార,వ్యాయామాలతోనే ఆరోగ్యం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పౌష్టికాహారం,క్రమం తప్పని వ్యాయామాలతో ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవచ్చని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు బాస రత్నశ్రీ పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు పిసిఓఎస్ పైన



మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆవిడ మాట్లా డారు.నెలసరి సక్రమంగా కాకపోవడానికి కారణాలు వివరించారు.జంక్ ఫుడ్‌ను మానివేసి,ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు .పిసిఓఎస్ సమస్య యువతులు,టీనేజ్ బాలికల్లో అధికంగా ఉంటుందని అన్నారు.హార్మోన్స్ అసమతౌల్య నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు సైడ్‌షో ద్వారా రత్నశ్రీ వివరించారు.ప్రిన్సిపల్ అలియామక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, అధ్యా పకులు సమీనా,రుమాన, శ్రీలత,శిల్ప,గంగాభవాని,పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న బీట్ అధికారికి ఆత్మీయ సత్కారం

*భీమారం,ప్రభాతవార్త :*

ఉమ్మడి మేడిపల్లి మండలం గోవిందారం అటవీ సెక్షన్ అధికారిగా గత దశాబ్ద కాలంగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అటవి శాఖ అధికారి



గాండ్ల మధుసూదన్‌కు ఆత్మీయ సత్కారం చేశారు.భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో మధుసూదన్‌ను ఘనంగా సత్కరించారు.మధుసూదన్ మాట్లాడుతూ తన దశాబ్దకాలం విధులకు సహకరించిన ప్రజాప్రతినిధులకు అధికారులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిమాజీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు,బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి,మాజీ ఎంపిటిసిలు వులిసె శ్రీనివాస్,బాల్సాని రవి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సురేంధర్ రావు,మాజీ సర్పంచ్ గాజోజి చారి,మాజీ ఉపసర్పంచ్ బండపల్లి గంగరాజం,సీనియర్ పాత్రికేయులు గజం శంకర్,లైన్ ఇన్స్పెక్టర్ తెడ్డు గంగారాం,పల్లికొండ స్వామి,కాంగ్రెస్ నాయకులు బండారి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జగిత్యాల టౌన్ పోలీస్

### గోవిందుల జీవన్ 17వ సారి విజయవంతంగా రక్తదానం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గోవిందుల



జీవన్,తను ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా తనవంతు సాయం చేస్తూ అత్యవసర సమయంలో తనవంతు సాయంగా రక్తదానం చేస్తూ ఎన్నో ప్రాణాలను కాపాడుతున్నాడు.ఈ క్రమంలో మరోసారి రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రాణదాతల తరపున జీవన్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రెండవ విడత రైతు రుణమాఫీ

### బీర్‌పూర్ మండలంలో 600 మంది రైతులకు లబ్ది

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో రెండో విడత రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.సిఎం రేవంత్‌రెడ్డి రెండవ దఫా రుణమాఫీ ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు అందరితో కలిసి వీక్షించారు.ఇప్పటి వరకు బీర్‌పూర్ మండలంలో మొదటి దఫా 1970 మంది రైతులకు రుణమాఫీ రెండవ దఫాలో 600 మంది రైతులకు రుణమాఫీ ద్వారా లబ్ది చేకూరినట్లు వ్యవసాయ అధికారి అనూష తెలి పారు.ఈ కార్యక్రమంలో మండ వ్యవసాయ అధికారులు రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

*ధర్మపురి,ప్రభాతవార్త :*

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ధర్మపురి గోదావరి తీరాన మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ బాధ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్ పక్షాన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య,లయన్స్ క్లబ్ బాధ్యులు ఇందారపు రామకృష్ణ,జక్కు రవీంధర్,సిరుపతి రాజన్న,సంగనబట్ల దినేష్,అప్పాల రాజలింగం ,మామిడాల రవీంధర్,కట్ట శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.





# జగిత్యాల వార్త



## కులగణన చేపట్టి,బిసి రిజర్వేషన్లు పెంచాలి

### అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

### బిసి సంక్షేమ సంఘం డిమాండ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 48 శాతానికి పెంచుతామన్న హామీ నెరవేర్చాలని కులగణన చేపట్టి బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,లేదంటే ఎన్నికలను అడ్డుకుంటామని కులగణనపై ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కులగణన చేపడుతామని హామీ ఇచ్చారని,జనగణన చేపట్టి తర్వాతనే బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే సర్పంచ్ ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికలు జరపాలని 13 బిసి సంఘాలు 30 కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నామని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 20 శాతం ఉన్న రిజర్వేషన్‌ను 42 శాతం పెంచాలని డిమాండ్ చేశారు.లేకుంటే రాష్ట్రంలో రాస్తారోకో చేస్తామని,నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తిరుపురం రాంచందర్,బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్,బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపల్లి మల్లీశ్వరి,బిసి యువజన సంఘం కోరుట్ల మండల అధ్యక్షులు భీమనాతి రవికుమార్,బిసి గ్రామ శాఖ అద్యక్షుడు ఎదురుగట్ల చక్రపాణి,యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్,ముద్దం గంగారెడ్డి,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి బురదమయం

### ఇబ్బందులు పడుతున్న రైతులు,వాహనదారులు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

గుట్రాజ్‌పల్లి నుండి లక్ష్మిపూర్‌కు వెళ్లే రహదారి బురదమయమైంది.ఈ రహదారి గుండా పొలం పనులకు,ఇతర గ్రామాలకు వెళ్లే రైతులు గ్రామస్తులు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుంది.అంతే కాకుండా ప్రతి రోజు ట్రాక్టర్ కేజివీల్స్ రోడ్డుపై నుండి వెళ్లడంతో రోడ్డు ధ్వంసమై చెడిపోతుందని ఆయా గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## శ్రీ సరస్వతి శిశుమందిర్ అభివృద్ధికి సాయం అందించిన 2005-06 బ్యాచ్ విద్యార్థులు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త: శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో 2005-2006, 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కొరకు, మరియు వివిధ బోధన ఉపకరణాలకై రూ. 51,000 అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం పాఠశాల అధ్యక్షులు గుంటుక గౌతమ్ ఇట్టి రూపాయల్ని



వారు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల గౌరవ అధ్యక్షులు శ్రీ పోహోర్ తుకారం, జిల్లా సహ కార్యదర్శి శ్రీ గుంటుక గంగాధర్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు శ్రీ రవితేజలు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం చాలా సంతోషం కలిగిస్తుందని, వారిచ్చిన వితరణ డబ్బుల్ని పాఠశాల అభివృద్ధికి వెచ్చిస్తామన్నారు. ఈ దాతృత్వంలో పూర్వ విద్యార్థులు ముక్క నరేష్, పెండెం వినోద్, బ్రహ్మాదండి, మధుకర్, గన్నరం నవీన్, కుర్ర రాజేందర్, గుజ్జెటి శ్రీకాంత్, గంగుల రాజ్‌కుమార్, చెన్న గంగప్రసాద్, గుంటుక నిరోషా, అరిగెట శ్రీలత, కోటగిరి సౌమ్య, తాటికొండ అనూష, గుండు ప్రత్యుష, కోటగిరి నిరోషా భాగస్వామ్యం ఉంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు రామగిరి లావణ్య, ఆచార్యులు పూజ, రచన, శ్రీజ, మానస, శ్రీవిద్య, వందనన తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పార్మాసిస్ట్‌కి సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథామకి ఆరోగ్య కేంద్రంలో పార్మసిస్ట్‌గా పనిచేస్తున్న ఉదయ్‌కుమార్ బదిలీపై వెళ్తున్నందున లయన్స్ క్లబ్



ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు శాంతభూషణ్ మాట్లాడుతూ పార్మసిస్ట్‌గా ఉదయ్ ఆసుపత్రిలో వారి విధులు ఎంతో సక్రమంగా నిర్వహించారని, ఉత్తమ పార్మసిస్ట్‌గా రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో అవార్డులు అందుకొని ఆసుపత్రికి మంచి పేరు తీసుకొచ్చారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నేమూరి సత్యనారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు నాంపల్లి రమేష్, సుంకెం రాజశేఖర్, సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ వేదికగా నూతన ఆలోచనలకు ఆహ్వానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త: ఇంటింటా ఇన్నోవేషన్ వేదికగా నూతన ఆలోచనలకు ఆహ్వానం పలుకుతూ, గ్రామ స్థాయిలో ఇన్నోవేషన్ ఆవిష్కరణ ప్రోత్సాహించాలని ఇంఛార్జ్ ఎంపీడీవో రామకృష్ణ, ఇన్నవేషన్ డ్రిస్టిక్ కో ఆర్డీనేటర్ జలేందర్ అన్నారు. మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇన్నోవేషన్



కార్యక్రమంపై గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇన్నవేషన్ కార్యక్రమంలో భాగంగా సమస్యలకు పరిష్కారం, (ఇన్నోవేషన్) కొత్త పరికరాలు, యంత్రాలు, కొత్త నమూనా విధానాలు తయారు చేసి వాటి ఆవిష్కర్తలు తమ పేరు, ఆవిష్కరణ పేరు, ఫోన్ నెంబరు ఆవిష్కరణ వివరాలను 100 పదాలతో రాసి, ఆగస్టు 3, 2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆవిష్కరణలకు వయసు విద్యతో సంబంధం లేదని, ఉత్తమ ఆవిష్కరణలకు 15వ తేదీన జిల్లా కేంద్రంలో ఎగ్జిబిట్ల ప్రదర్శన, ఎంపికైన ఆవిష్కరణలకు బహుమతులు ఉత్పత్తి మార్కెటింగ్‌కు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో తిరుపతి రావు, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

మల్లాపూర్, ప్రభాతవార్త: తేది: 30-07-2024 రోజున మల్లాపూర్ రైతు వేదిక యందు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి గారిచే నేరుగా రుణమాఫీ రెండవ విడత లాంచనంగా ప్రారంభం మరియు లబ్దిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరిపినాము. భూమి కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ వర్తిస్తుంది. ఈ పథకం స్వల్ప కాలిక పంట రుణాలకు మాత్రమే వర్తిస్తుంది. 12.12.2018 తేది తర్వాత మంజూరైన మరియు 9.12.2023 తేది నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిసుంది. రెండు లక్షల కంటే రుణం ఎక్కువ ఉంటుందో ఆ రైతులు రెండు లక్షల పైబడి ఉన్న వారు రుణాన్ని మొదట బ్యాంక్‌కు చెల్లించాలి ఆతర్వాత అర్హత గల రెండు లక్షల మొత్తాన్ని రైతు కుటుంబీకుల రుణ ఖాతాలకు బదిలీ చేస్తారు. మల్లాపూర్ మండలంలోని రెండవ విడత రుణమాఫీ రైతుల లబ్దిదారుల సంఖ్య 1792 ఈ కార్యక్రమంల రైతులు, వ్యవసాయ విస్తారణ అధికారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఎన్నికైన మైలారపు



లింబాద్రిని సన్మానించిన స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట కిరణ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు, పుల్లూరి నవీన్, అనంతుల రమేష్, దేవరశెట్టి రమేష్, బండారి గోపి, చిలువంతుల మారుతి రాజ్, బండారి మారుతి, దొంతుల చక్రపాణి, బూసం సుధాకర్‌లు సన్మానించారు.

## వర్షాకాలంలో తీసకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త: వర్షాలు ఎక్కువ కురుస్తున్న నేపథ్యంలో పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రైతు రుణమాఫీ కార్యక్రమంపై దృశ్య శ్రావణం ద్వారా వీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి



రెండో విడత రుణమాఫీ లక్ష నుంచి లక్షన్నర వరకు చేస్తున్న సందర్భంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దీపిక, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్యామ్, నరేష్, రవళజక తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

**-నిజామాబాద్‌లో ఎస్సీ,ఎస్టీ కేసు విచారణ**

**-పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

కోనరావుపేట,ప్రభాతవార్త: అంకితభావంతో విధులు నిర్వహించినప్పుడే ప్రజలకు మెరుగైనా సేవలందించగలమని ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి అన్నారు. మంగళవారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం నిజామాబాద్‌కు చెందిన దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు పై నమోదైనా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో భాగంగా గ్రామశివారులోని వివాదస్పద భూమి వద్ద ఎస్పై అంజనేయులుతో కలిసి విచారణ చేపట్టారు. ఇక్కడ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్,జగన్,నాగరాజు తదితరులు ఉన్నారు.



## ఎస్ఆర్ఎస్పి కెనాల్ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలి

**- తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త: శ్రీ రాంసాగర్ ప్రాజెక్ట్ ద్వారా కాలువ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో అధకారులకు విజ్ఞప్తి చేశారు. ఎస్ఆర్ఎస్పి కెనాల్ కింద ఆయకట్టు రైతులు వానాకాలం వరి పంట సాగు నిమిత్తం నార్లు పోసి 15 రోజుల నుండి 25 రోజులు కాల వ్యవధి కావస్తోందనీ, కెనాల్ నీటిని విడుదల చేయకపోవడంతో నాటు వేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వరి నార్లు ముదిరిపోతాయనే కారణంతో ఆయోమయ పరిస్థితులతో ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కావున రైతుల అవసరాలను దృష్టిలో ఉంచకొని పొలాల్లో వరి నార్లు వేసుకునేందుకు ఎస్ఆర్ఎస్పి కెనాల్ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఎస్ఆర్ఎస్పి అధికారులకు విజ్ఞప్తి చేశారు.






# బీసి డిక్లరేషన్ తో బిసి రిజర్వేషన్లు ఏర్పాట్లు చేయాలి

## ఓబిసి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

బీసిలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఇచ్చిన హామి ప్రకారం బీసి డిక్లరేషనుతో బీసి రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని ఓబిసి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట ఓబిసి అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంటేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామరెడ్డి సభలో బీసి డిక్లరేషన్ నిర్వహించి బీసిలకు న్యాయం చేస్తామని తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలేదని అన్నారు.గొల్ల కురుమలను ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రెండవ విడుత గొర్రెల పంపిణి చేయాలేదని అన్నారు. అన్ని బీసి కూలల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసి యువతకు చిరు వ్యాపారలకు నిర్వహించేందుకు వడ్డి లేకుండా పది లక్షల రుణాలు అందించాలని అన్నారు. ఎంబిసి కూలలకు మంత్రిత్వ శాఖ ఏర్పటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కుటుంబాలకు ర్యాంక్‌తో సంబంధం లేకుండా ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యాక్రమంలో రాష్ట్ర కర్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, సత్తయ్య, మల్లికార్జున్, దాసరి శ్రీనివాస్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యాదర్శి గుండెల్లి వేణుగోపాల్, రాజం ప్రకాష్ యాదవ్, పార్లమెంట్ కన్వీనర్ ఆడేపు రవీందర్, శీలం రాజు,శ్రీనివాస్, శేఖర్, సంజీవ్, లక్ష్మి, నవీన్ యాదవ్, సంతోష్ బాబు, అంజాగౌడ్, శ్రీధర్ దేవెందర్,రాజు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# మౌన దీక్షకు తరలిన స్పెషల్ టీచర్ల జెఎసి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

స్పెషల్ టీచర్స్, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్ల, స్పెషల్ టీచర్ల జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగిన మౌన దీక్షకు పెన్షనర్ల, 398 స్పెషల్ టీచర్ల సిరిసిల్ల జెఎస ఆధ్వర్యంలో దాదాపు 25 బమంది రిటైర్డు ఉపాధ్యాయులు సిరిసిల్ల నుంచి ప్రత్యేక వాహనంలో బయలు దేరి హైదరాబాద్‌కు మంగళవారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో రిటైర్డు ఉపాధ్యాయులు జెఎసి కన్వీనర్ వి.మధూకర్ రావు, కో కన్వీనర్లు ఎ.రాజేశ్వర రావు, రిటైర్డు ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు, ఆనంద రెడ్డి, ఈ.దేవయ్య, శనిగరం అశోక్, బి.ఆనంద్, గాజుల ప్రతాప్, ఎ.హనుమంత రెడ్డి, కె.రమేష్, ఎండి.రియాజుద్దీన్, ఎస్.రాధాకిషన్, ఎస్.రాజేశ్వర రావు, ఎస్.రామారావు, డి.రాజన్న, సిహెచ్.జనార్ధన్, ఎస్.రామారావు, టి.అంజయ్య, ఎస్.భాస్కర్, పి.గోవర్ధన్, ఎస్.భూమ్ రావు, బి.దేవరాజం తదితరులున్నారు.



# ప్రమాదాల నివారణకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలి

## - టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ప్రమాదాల నివారణకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌కు టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గోదావరిఖనిలో సింగరేణి ఆర్జీ 1 ఇన్‌ఛార్జి జిఎంకు ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ప్రమాదాలను పరిశీలిస్తే ఈ రక్షణ సంవత్సరం ఏడు నెలల కాలంలోనే ఐదుగురు కార్మికులు మృత్యువాత పడినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష 17వేల మంది కార్మికులతో కేవలం 20 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని మాత్రమే సాధించామని, ప్రస్తుతం 39 వేల మంది కార్మికులతో70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్మికులు తమ రక్తాన్ని చిందించి, బొగ్గు ఉత్పత్తిలో సమిదలవుతున్నారని, ప్రపంచ వ్యాప్తంగా లభిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని బొగ్గు గనులలో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్మికుల ప్రాణ రక్షణకు బొగ్గు గనులలో చేపట్టాల్సిన తక్షణ రక్షన చర్యలను ఆ లేఖలో వివరించారు. ప్రమాదాల నివారణకు పటిష్టమైన రక్షణ వ్యవస్థ రూపొందించాలని, ప్రమాదాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అధికారులను శిక్షించడంలో విఫమైతే సింగరేణి వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, కేంద్ర నాయకులు పర్లపల్లి రవి, ప్రవీణ్, చెలుకలపల్లి శ్రీనివాస్, చల్ల రవీందర్ రెడ్డి, ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్, దూట శేషగిరి, పల్లె సురేందర్, జనగామ మల్లేష్, పులిపాక శంకర్, రొడ్డ సంపత్, శ్రావణ్ తదితరులున్నారు.



# ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఎల్లమ్మ ఆలయంలో పూజలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని, ఎల్లమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించి, పూజలు చేశారు. ఈ మేరకు గ్రామ ప్రజలందరూ బాగుండాలని, పాడి, పంట బాగా పడాలని ఎల్లమ్మ తల్లికి వారు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకులు మిరాల భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సునీల్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు రంగు దేవేందర్, కిషోర్, శ్రీనివాస్, గ్రామస్తులు, తదితరులున్నారు.





# ఉన్నతాధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు

## - బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలో సెప్టిక్ ట్యాంక్‌లో పడి చనిపోయిన మృతుని కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేదని అధికారుల దగ్గరికి వస్తే నేడు ఉన్నతాధికారులు కూడా నిర్లక్ష్యంగా పట్టించుకోకపోవడం సరికాదని బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష అన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని పెద్దపల్లి జిల్లా కోయ శ్రీ హర్షకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉన్న సొంత ప్రయోజనాల కోసం కాదని, ప్రజల పక్షాన పోరాటం కోసమే అంటూ గొంతు ఎత్తి చెబుతూ కలెక్టర్‌కు ప్రజల సమస్యలను తీర్చాలని ఎన్నో సమస్యలపైన విన్నవించిన ఏ ఒక్క సమస్య పరిష్కరించి, ప్రజల పక్షాన నిలబడిన రోజే లేదని అన్నారు. నెగ్లిజెన్స్ ఆఫ్ డ్యూటీ కింద కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, దీనిపై చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి దృష్టికి తాను ఖచ్చితంగా తీసుకెళ్తానని, ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా పోరాడుతామని, పెద్దపల్లి పట్టణంలో సెప్టిక్ ట్యాంక్‌లో పడి చనిపోయిన మృతుని కుటుంబానికి న్యాయం చేసేంత వరకు బాధిత కుటుంబం పక్షాన అండగా నిలబడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సెలర్ లైశెట్టి బిక్షపతి, ముత్తారం రమేష్, పల్లె రాకేష్, చికురాయ్ బిఆర్ఎస్ యువకులు నవీన్, శ్రవణ్, శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# దేశంలోనే ఏక కాలంలో రెండు లక్ష రుణ మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌కే దక్కుతుంది

**- టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు తీరని అన్యాయం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దేశంలోనే ఏక కాలంలో రెండు లక్ష రుణ మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌కే దక్కుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఆయన బడ్జెట్‌పై ప్రసంగించారు. గత ఏడాది వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో భాగంగా 2లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని ప్రకటించిన హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రైతులకు రుణ మాఫీ చేసేందుకు ఎంతగానో శ్రమించారని, ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పి నాలుగు విడతలు వేసి డబ్బులు వడ్డీలకే సరిపోయాయని అన్నారు. రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రుణ మాఫీ చేస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికలు సమీపించే సమయంలో కొంత మందికే రుణ మాఫీ చేశారని, అనేక మంది రైతులకు రుణ మాఫీ చేయలేదని అన్నారు. దీంతో రైతులు అప్పుల పాలయ్యారని విమర్శించారు. రైతు బంధు ఒకటే సర్వరోగ నివారిణి అని భావించిన గత ప్రభుత్వం రుణ మాఫీ సక్రమంగా చేయలేదని, ఇతర పథకాలను కొనసాగించలేదని అన్నారు. పంట సాగు విషయంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీలు రైతులను ఇబ్బందులకు గురి చేశాయని పేర్కొన్నారు. దొడ్డ బియ్యం తీసుకోబోమని కేంద్ర ప్రభుత్వం చెబితే, సన్న వడ్లు మాత్రమే పండించాలని, పత్తి పంట వేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి రైతులను అయోమయానికి గురి చేశాయని అన్నారు. రైతులకు మంచి చేస్తే ఏ ప్రభుత్వానైనా ఆశీర్వదిస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రైతుల్లో ప్రగాఢమైన విశ్వాసం నెలకొందని చెప్పారు. రుణ మాఫీ విషయంలో ఎక్కడైనా అవంతరాలు తలెత్తితే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తే సవరించి, సదరు రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రతిపక్షాలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయ రమణా రావు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.



# అన్ని వనరులున్న రామగుండంలో 800 మెగవాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

**- రామగుండం నియోజక వర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

అన్ని వనరులు పుష్కలంగా ఉన్న రామగుండంలో 800 మెగవాట్ల విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మంగళవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. తెలంగాణ వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంత్రులు, శాసన సభ్యులు చర్చించిన అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియోజక వర్గ సమస్యలపై ప్రస్తావించారు. నిజాం పాలనలో 2 మెగవాట్ల నుంచి మొదలు పెట్టిన బి పవర్ హౌస్ విద్యుత్ ప్లాంట నేడు 62.5 మెగవాట్ల ప్లాంట్‌గా అవతరించిందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశానికి వెలుగులు ఇస్తున్న రామగుండం చీకటిమయం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు రామగుండంలో సబ్ సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని, మళ్లీ రామగుండంకు పునర్వైభవం తీసుకొస్తామని, మాంచెస్టర్ ఆఫ్ సిటీగా రామగుండంను చేస్తామని, రామగుండంలో ఓపెన్ కాస్ట్ లేకుండా బొగ్గు బావులకే ప్రాధాన్యత ఇచ్చేంత వరకు కుర్చి వేసుకొని కూర్చుంటానన్న అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ గత పది సంవత్సరాల్లో రామగుండంలో ఇటుక్క పుల్ల అట్టు పెట్టలేదని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రామగుండం పూర్తిగా అంధకారమైందని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను రామగుండంలో సబ్ సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనికోరామని, ఈ అసెంబ్లీలో కూడా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మరోమారు కోరారు. అదేవిధంగా పత్తిపాక రిజర్వాయర్‌తోపాటు ఎల్లంపల్లి, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే ప్రారంభిస్తే రెండు ఉమ్మడి మండలాల వ్యవసాయ సాగు భూములు సస్యశ్యామలం అవుతాయని ప్రస్తావించారు.



# త్రినిటి ఇంజనీరింగ్ కళాశాలకు జెఎన్‌టియు బిటెక్ సిఎస్ఇ (ఎఐఎంఎల్) అనుమతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని త్రినిటి ఇంజనీరింగ్ కళాశాలకు 2024 సంవత్సరానికి గాను నూతనంగా జెఎన్‌టియు బిటెక్ సిఎస్ఇ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లర్నింగ్ (ఎఐఎంఎల్) రెండో ఫేస్ తెలంగాణ ఇఎపిసెటి కౌన్సెలింగ్‌కు అనుమతి లభించింది. ఈ సందర్భంగా కళాశాల



వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో ఉమ్మడికరీంనగర్ జిల్లా4, పెద్దపల్లి జిల్లాలోని త్రినిటి ఇంజనీరింగ్ కళాశాల 2008వ సంవత్సరంలో స్థాపించిన నాటి నుంచి పరిశ్రమకు కావాల్సిన ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్న ఎప్పటికప్పుడు వినూత్నమైన బిటెక్, ఎంటెక్, ఎంబిఎ, డిప్లమా, డిగ్రీ కోర్సులను ప్రవేశ పెడుతూ 2024లో కూడా బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లర్నింగ్ (ఎఐఎంఎల్) కోర్సు జెఎన్‌టియు, రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు పొంది టిజి ఇఎపిసెటి రెండవ దశలో కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని, దీన్ని గమనించి కళాశాలను మొదటి ఆప్షన్‌గా ఎంచుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేషన్, ఎఓ సురేష్, రాజిరెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్, ప్రభాకర్, స్వాతి తదితరులున్నారు.

# మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

జిడికె 2వ గని ప్రమాదంలో పైకప్పు కూలి గాయపడి హైదరాబాద్ ఓమెగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు శంకర్, నోయల్, సంపత్‌లను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యులు వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఇక ముందు సింగరేణి గనుల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలను తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆయన డిమాండ్ చేశారు.



# తెలంగాణలో విచ్చలవిడిగా డ్రగ్స్ అమ్మకాలు

**- పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**- బిజెపి మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, సంఘ విద్రోహులకు తెలంగాణ అడ్డాగా మారిందని బిజెపి మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అమర్ చంద్ కళ్యాణ మండపంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపు ఓబిసి డిక్లరేషన్ చేసి, బిసి కుల గణన చేపట్టి, కమిషన్ నివేదిక ఆధారంగా బిసిలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారని, అయినప్పటికీ బిసి డిక్లరేషన్‌పై అసెంబ్లీ సమావేశాల్లో ఊసెత్తలేదని అన్నారు. నిరుద్యోగుల అండదండలతో గద్దెనెక్కి, ఆ తర్వాత నిరుద్యోగు సమస్యలు మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ 1, 2, 3, 4 నోటిఫికేషన్లలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లే తప్పా, కొత్తగా భర్తీ చేపట్టలేదని విమర్శించారు. కాంపిటీషన్ పరీక్షలకి కనీస గడువు ఇచ్చి పరీక్ష తేదీని ప్రకటించాల్సి ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ విషయాన్ని విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి గ్రామంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యమవుతున్నాయని, వాటి భారీన పడి యువత పెడదారి పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల కట్టడిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని ఆరోపించారు. బిసి డిక్లరేషన్, రైతు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు స్థాయి నుంచి సర్పంచి, ఎంపిటిసి స్థానాల్లో గట్టి పోటీ ఇచ్చేలా కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శీలారపు పర్వతాలు, అసెంబ్లీ ప్రభారీ ఆరుముళ్ల పోషం, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, నాయకులు తంగేడ రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, ఒల్లె తిరుపతి, వేల్పుల రమేష్, కందుల సదయ్య, ముంజ రాజేందర్, పడాల శ్రీనివాస్, గాండ్ల రాజేశం, ఉమేష్, మెండే సతీష్, వెంకటేష్, ఉపేందర్, సబ్బు మల్లయ్య, మల్లేష్, వేణు, రవీందర్, తదితరులున్నారు.



# జీప్యాట్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇద్యార్థుల ప్రతిభ





**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ ఫార్మసీ విద్యార్థులు, అఖిల భారత స్థాయిలో నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహించిన జీప్యాట్(గ్రాడ్యుయేట్ ఫార్మసి ఆప్టిట్యూడ్ టెస్ట్)లో కళాశాల చరిత్రలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీశైలం ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ పరీక్షలో మొత్తం పదిహేడు మంది విద్యార్థులు జి.నందిని, వై.స్నేహ, ఏ.రమ్య, ఏ.లోకేశ్, ఎం.సాయికిరణ్, జి.ప్రత్యూష, పి.నవిత, డి.మేఘన, బి.పల్లవి, కె.శివాని, ఎం.ప్రవళిక, బి.మోహన్, సీహెచ్.చక్రధర్, ఎన్.శిరీష, ఎం.నితిన్, డి.విజయ్, కె.ప్రభాష్ అర్హత సాధించినట్లు తెలియజేశారు. విశ్వవిద్యాలయ ఇంఛార్జ్ వైస్ ఛాన్సలర్ సురేంద్ర మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వరప్రసాద్, సహాయ రిజిస్ట్రార్ వై.కిషోర్, అధ్యాపకులు డాక్టర్ బి.భాగ్యలక్ష్మి, జి ఎల్ అర్చన, డాక్టర్ సిహెచ్.అనిల్ కుమార్, డాక్టర్ కె.తిరుపతి, పి.క్రాంతి రాజు, జె.అశ్వినిలు విద్యార్థులను అభినందించారు. విశ్వవిద్యాలయ కళాశాల చరిత్రలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన ప్రిన్సిపాల్, అధ్యాపకులను వైస్ ఛాన్సలర్ ప్రత్యేకంగా అభినందించారు. జీ.ప్యాట్ అర్హత సాధించిన అభ్యర్థులకు దేశంలోని నైపర్ వంటి అత్యుత్తమ సంస్థలలో ఎం.ఫార్మసీ కోర్సులో ప్రవేశం లభిస్తుందన్నారు.. కోర్సు వ్యవధిలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నెలకు రూ.12వేల ఉపకారవేతనం చెల్లిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులకు పిహెచ్‌డిలో ఎంట్రన్స్ లేకుండా ప్రవేశం లభిస్తుందని తెలిపారు.

# ప్రతి రైతుకు రుణ మాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఫిర్యాదుల నమోదుకు 18005995459 టోల్ ఫ్రీ నెంబర్‌తో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు**

**- సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు రుణ మాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణ మాఫీ నిధులు చేరి, రుణ మాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రి వర్యులు, శాసన సభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణ మాఫీమొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణ మాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6లక్షల 40వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణ మాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెండు విడుదలలో కలిపి మన జిల్లాలో మొత్తం 42వేల 965 మంది రైతులకు 271 కోట్ల రుణ మాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. రుణ మాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులు నమోదు చేస్తే 30 రోజులల పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణ మాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం రుణ మాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, ఎల్‌డిఎం వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.





# రైతు రుణమాఫీ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట (హుజురాబాద్ రూరల్), ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు రైతువేదిక లో రుణమాఫీ వేడుకలు రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు రెండో విడత 1 లక్ష 50వేల రూపాయలు రైతు రుణమాఫీలో భాగంగా హుజురాబాద్ రైతు వేదికలో రైతులు, కాంగ్రెస్ నాయకులు కలిసి సిఎం రేవంత్ రెడ్డి సందేశాను టివి మానిటర్ ద్వారా వీక్షించారు. రైతు రుణమాఫీ పథకం కింద హుజురాబాద్ నియోజకవర్గ పరిధి నందు 1 లక్ష 50వేల రూపాయల వరకు రుణమాఫీ పొందిన రైతులు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు, మైనార్టీ నాయకులు ఎండి. అఫ్సర్, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, మహిళా విభాగం కాంగ్రెస్ నాయకురాలు లంకదాసరి లావణ్య, సమ్మెట సంపత్, సదానందం, నేరెళ్ళ మహేందర్ గౌడ్, తాళ్లపల్లి రమేష్, బండారి సదానందం, సొల్లు దశరథం, కుమారస్వామి, వినోద్ రెడ్డి, ఐలయ్య, సదానందం, ఉడుత ప్రణయ్, పుల్ల రాథ, సొల్లు సునీత, ఎండి. తౌసిఫ్, గంటా కిరణ్ రెడ్డి, ఎర్ర నాగరాజు, గడ్డం రాఘవేంద్ర, సందీప్ రెడ్డి, ఎర్ర రవీందర్, ఎర్ర రమేష్, పెరుమాండ్ల బిక్షపతి తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు సర్కారు ప్రత్యేక కృషి

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు(యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ బిల్ 2024)ను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ఈ మేరకు శాసనసభలో పరిశ్రమల, ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారని తెలిపారు. ఉపాధి అవకాశాలున్న రంగాలకు సంబంధించి వివిధ కోర్సులను ఈ యూనివర్సిటీలో అమలు చేస్తుందని చెప్పారు. ఏటా 20వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా దీనికి తీర్చిదిద్దనున్నారని తెలిపారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో బ్లూబెల్స్ విద్యార్థిని ప్రతిభ




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థిని కొర్ర శ్రీహిత 6వ తరగతి హైదరాబాద్‌లోని మూసాపేట కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో అంతర్జాతీయ స్థాయి అండర్ 11 పోటీల్లో పాల్గొని కటాలో రజిత పతకం, కుమైట్‌లో బంగారు పతకం సాధించింది. దాదాపు మూడు వేలకుపైగా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి శ్రీహితను అభినందించి ఇలాంటి పతకాలు మరెన్నో సాధించాలని ఆశీర్వదించారు.

## అంటరానితనం నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**చందుర్తి, ప్రభాతవార్త:** అంటరాని తన నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే (అంటరాని తనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంటరాని తనాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. గ్రామంలో ఏమైనా అంటరానితనం సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాపు, ఆర్ఐ శ్రీనివాస్, నాయకులు కటకం మల్లేశం, లింగంపల్లి బాబు, అంబాల శ్రీకాంత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ రావు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# కమలాపూర్ మండలంలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

## ముందస్తుగా గుర్తించి చికిత్స దిశగా అడుగు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. శిబిరం, వైద్యాధికారి డాక్టర్ నాగరాజ్, క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. పాల్గొన్న 103 మందిలో ఐదు రొమ్ము క్యాన్సర్ కేసులు, 10 గర్భాశయ క్యాన్సర్ కేసులు కనుగోనబడ్డాయి. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు భారతదేశంలోనే ఉన్నాయని ఒక నివేదికను ఉటంకిస్తూ క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం యొక్క ప్రాముఖ్యతను నాగరాజ్ వివరించారు. నివేదిక ప్రకారం భారతదేశంలో 2020లో 1.4 మిలియన్ క్యాన్సర్ కేసులు ఉన్నాయి. ఇది 2025 నాటికి 1.57 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. డాక్టర్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, స్క్రీనింగ్ క్యాంపులలో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించడం ఈ పెరుగుతున్న ఆరోగ్య సమస్యను ఎదుర్కోవడంలో సహాయపడుతుందని నాగరాజ్ చెప్పారు. ఈ ప్రాంతంలో క్యాన్సర్ భారాన్ని తగ్గించడానికి ఈ శిబిరం సరైన దిశలో ఒక అడుగు అయినప్పటికి పాల్గొనేవారి సంఖ్య తక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తుంది. మండలంలో ఎక్కువ జనాభా ఉన్నప్పటికి 103 మంది మాత్రమే శిబిరంలో పాల్గొనడం పట్ల డాక్టర్ నాగరాజ్ నిరాశ వ్యక్తం చేశారు. క్యాన్సర్ పై అవగాహన కల్పించాలని, స్క్రీనింగ్ క్యాంపుల్లో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించాలని ఆయన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులను కోరారు.

# వరద కాలువకు నిధులు కేటాయింపుకు కృషి చేయాలని ప్రణవ్ బాబుకు వినతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వరద కాలువకు నిధులు కేటాయింపు కోసం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబును మంగళవారం ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. జమ్మికుంట పట్టణంలోని ఆరో వార్డులో వరద కాలువకు నిధులు అంచనా విలువ రూ. 49 లక్షలు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్ళి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. జమ్మికుంట ఆరో వార్డులోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద కాలువను ప్రణవ్ బాబు పర్యటించి అతి త్వరగా నిధుల కేటాయింపుకు కృషి చేసి మా వార్డు ప్రజల కష్టాలను తీర్చాలని ప్రణవ్ బాబుకి శ్రీపతి నరేష్ ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ వైధ్యాధికారిగా రాజ్ కుమార్ కు పూర్తి బాధ్యతలు

మల్యాల, ప్రభాత వార్త:

పశుసంవర్ధక శాఖలో ఇటీవల జరిగిన బదిలీలల్లో భాగంగా మల్యాల మండల కేంద్రంలో కొన్నేళ్ళుగా ఖాళీగా ఉన్న పశు వైద్య కేంద్రం వైద్య అధికారి పోస్టులో రామన్నపేట వైద్య అధికారి రాజ్ కుమార్ ను బదిలీ చేశారు. ఇప్పటి వరకు రామన్నపేటలో విధులు నిర్వహిస్తూ మల్యాల ఆసుపత్రి ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న రాజు కుమార్ ను బదిలీల క్రమంలో రామన్నపేట నుండి మల్యాలకు బదిలీ చేయగా రామన్నపేట పశు వైద్య కేంద్రానికి కోటేశ్వర రావును నియమించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



రోడ్డు పై ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి బైక్ అదుపు తప్పి కింద పడిన సంఘటనలో యువకుడికి తీవ్ర గాయలు అయిన సంఘటన మంగళవారం జమ్మికుంట మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల లోకి వెళితే.... వీణవంక మండలంలోని లక్ష్మక్క పేట గ్రామానికి చెందిన దాసరపు సతీష్ అనే యువకుడు బైక్ పై వెళ్తుతుండగా ఎదురుగా వస్తున్న కుక్కని తప్పించబోయి బైక్ అదుపు తప్పి కింద పడడంతో తీవ్ర గాయాలు కాగా స్థానికులు గమనించి 108 కు సమాచారం అందించగా 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం జమ్మికుంట హస్పటల్ కు తరలించారు.

# మహిళలను ఆర్థికంగా శక్తివంతులుగా తీర్చిదిద్దాల్సిందే

## జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



మహిళలను ఆర్థికంగా శక్తివంతులు చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి కార్యక్రమంపై సంబంధిత శాఖలైన గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, నాబార్డ్, లీడ్ బ్యాంకు, పశు, మత్స్య, వ్యవసాయ, స్త్రీనిధి, పరిశ్రమలు, విజయ డైరి తదితర శాఖల అధికారులు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్యల ప్రతినిధులతో జరిగిన సమన్వయ సమావేశంలో ప్రణాళిక రూపకల్పన, అమలుపై సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ.కృష్ణన్, అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శులు సంతోష, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



# నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణాల

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం కొదురుపాక మిడ్ మానేరు బ్రిడ్జీ నడి రోడ్డుపై ఏళ్ళ తరబడిగా రోడ్డుకు గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. గుంతను తప్పించబోయి అదుపుతప్పి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు పై ఆదమరిస్తే అంతే సంగతులు... చీకట్లో అయితే మరి ఘోరం.... శివరాత్రి వస్తేనే మన అధికారులకు తట్టేడు మట్టి పోసి చేతులు దులుపుకుంటారు... ఇది మన వ్యవస్థ తీరు

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

మల్యాల, ప్రభాత వార్త:



గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా నిరుపయోగంగా ఉన్న పాత్రలను తొలగించాలని మల్యాల మండల పంచాయతీ అధికారి ఎం. ప్రవీణ్ కోరారు. మంగళవారం మండలంలోని లంబాడిపల్లిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మురికి కాలువ లో దోమల నివారణకు బయోటెక్ మందు స్ప్రే చేయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల నమోదు హాజరు శాతం పాఠశాలలో కనీస వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్భా పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడివో

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తాటిపల్లి శివారులోని కస్తూర్బా పాఠశాలను మంగళవారం మల్యాల ఎంపిడివో స్వాతి సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులను పరిశీలించారు. అంతేకాకుండా విద్యార్థులకు అందజేస్తున్న భోజనం, సరుకులు, వంట గది, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# సరయూనదిలో జనగామ జిల్లావాసి గల్లంతు

**- పట్టణంలోని ఓఫంక్షన్‌హాల్ యజమాని కూతురు**
**- పుణ్యనది స్నానాలకోసం వెళ్లిన కుటుంబం**
**- లక్ష్మణ్‌ఘాట్ వద్ద ప్రమాదం**
**- ఇంతవరకూ తెలియని బాలిక ఆచూకి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అయోధ్యలో సరయూ నది ఘాట్‌వద్ద జరిగిన ప్రమాదంలో జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ఓ బాలిక వరదనీటిలో కొట్టుకపోయిన సంఘటన సోమవారం ఉదయం నెలకొంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. జనగామ పట్టణంలోని గీతానగర్ వాసులైన తాళ్లపల్లి నాగరాజు కుటుంబ సభ్యులు రెండురోజుల క్రితం అయోధ్యలోని రామమందిరం తోపాటు స్థానికంగా ఉండే ఆలయాలను సందర్శించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 8గంటలకు సరయూ నది లక్ష్మణ్‌ఘాట్‌కు వెళ్లారు. ఓంసాయి ఫంక్షన్‌హాల్ యజమాని తాళ్లపల్లి నాగరాజు కుటుంబ సభ్యులు, భారీ వర్షాల నేపథ్యంలో పైన నుంచి ఒక్కసారిగా వరద నీటిని వదలడంతో ఘాట్‌పైకి వరద దూసుకవచ్చిందని దీంతో వీరిలోని ఐదురుగు నీటిలో పడిపోగా నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని, తేజస్వీని అనే బాలికమాత్రం వరదనీటిలో కొట్టుకపోయిందని తెలిపారు. నిన్న ఉదయం నుంచి ఎంత వెతికినా బాలిక తేజస్వీని ఆచూకి తెలియలేదన్నారు. ఈవిషయమై




కేంద్రమంత్రి బండి సంజయ్‌తో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి తెలియచేయగా వెంటనే స్పందించి అధికారులకు, యుపీసీఎం కార్యాలయంలో ఈవిషయమై చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ బాలిక తండ్రి తాళ్లపల్లి నాగరాజును ఫోన్‌లో పరామర్శించి యుపీ అధికారులను తక్షణమే గాలింపు చర్యలు చేపట్టి సహాయం చేయాల్సిందిగా కోరినట్లు తెలియచేశారు. కాగా, బాలిక గల్లంతై 24గంటలు గడుస్తున్నా ఇంకా బాలిక ఆచూకి తెలియకపోవడంతో కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు ఇప్పటికీ లక్ష్మణ్ ఘాట్ వద్దే ఉండిపోయారు.

# వెదురుతో వెయ్యి ఉపయోగాలు

**-బ్యాంబు సాగు రైతులకు ప్రోత్సాహక రాయితీలు**

**-జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న**

*మహబూబాబాద్,జూలై30,ప్రభాతవార్త*





బ్యాంబు(వెదురు)సాగుతో వెయ్యి ఉపయోగాలు ఉన్నాయని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ వెదురు సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహక రాయితీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో 23జాతులకు చెందిన 136రకాలైనా దేశీయ, విదేశీ వెదురు రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇది ఆకురాల్చు, సతత హరిత మొక్కగా ప్రసిద్ధి అన్నారు. ఈ మొక్క ఒక లీటరు నీటిని తీసుకొని 6.6గ్రాముల కలప ఇస్తుందన్నారు. వెదురు సాగుతో కులవృత్తులకు సైతం ఎంతో మేలు జరుగుతుందన్నారు.

**-వెదురు సాగు వలన లాభాలు:**



వెదురు సాగు వలన అన్ని రకాల నిర్మాణ రంగాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వెదురుతో వెయ్యి రకాల పరికరాలు తయారు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించు కోవచ్చు న్నారు. వెదురు కలపను నౌకాశ్రాయంలో, ఇస్రో శాటిలైట్ ప్రయోగాలలోను దీనిని వాడుతారన్నారు. ఐదవ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరానికి రైతుకు ఎకరాకు 35నుండి 40టన్నుల దిగుబడి వస్తుందన్నారు. దీని ద్వారా 20వేల యూనిట్ల విద్యుత్, 3వేల కిలోల బొగ్గు, 6వేల లీటర్ల ఇథనాల్, 3వేల కేజీల బయోగ్యాస్, 9వేల కేజీల పేపర్, 30వేల కేజీల ఆక్సిజన్, 3వేల కేజీల అగరబత్తిలు, 6వేల కేజీల ఫర్నిచర్ పొందవచ్చన్నారు. ఈ పంట సాగు ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. ఈ వెదురు సాగు ద్వారా భూతా పానికి కారణమైన కార్బన్‌డైఆక్సైడ్‌ను వాతావరణం నుండి తొలగించ వచ్చుని తద్వారా మెరైన పర్యావరణ పరిస్థితులు నెలకొంటాయన్నారు.

**-ప్రభుత్వం ద్వారా రైతుకు వచ్చే రాయితీలు:**

వెదురు పంట సాగు ఎకరానికి మొదటి సంవత్సరం రూ.10వేలు, రెండవ సంవత్సరం రూ.6వేలు, మూడవ సంవత్సరం రూ.4వేల చొప్పున మొత్తం రూ.20వేల రాయితీ లభిస్తుందన్నారు. రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ అధిక లాభాలు పొందాలని వారు కోరారు. వెదురు సాగుపై ఆసక్తి ఉన్న వారు జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులు దరఖాస్తు చేయు విధానంగా అవగాహన కల్పించాలి

**-ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలకు విద్యార్థులు దరఖాస్తు చేయువిధంగా అవగాహన కల్పించాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్ తెలిపారు. ఇంటింటా ఇన్నివేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి రాష్ట్ర ఇన్నివేషన్ సెల్ ఆవిష్కరణలు కోరిన అంశంపై మంగళవారం తన కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను వినియోగించేందుకు ఇదొక చక్కటి అవకాశమని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు సంక్షేమ శాఖల విద్యార్థులు ఆవిష్కరణలు తయారు చేయాలని సూచించారు. ఎలాంటి వయోభేదం లేదని చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మన చుట్టు పక్కల ఉన్నటువంటి సమస్యలని ఇన్నోవేషన్‌గా తీర్చిదిద్దాలనుకునేవారికి ఇదొక చక్కటి అవకాశమని, ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు అంది స్తుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా కో ఆర్డినేటర్ జాడి నరేందర్ 9440411878కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై30,ప్రభాతవార్త*



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని జగ్జీవన్‌రావ్ కాలనీ బెస్తబజార్ యుపిఎస్‌సి నందు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. మురికి గుంతలలో టిమోపాస్, బ్లీచింగ్ పౌడర్ చల్లినట్లు తెలిపారు. వైద్యశిబిరంలో 42మందిని పరీక్షించి ఉచితంగా మందులను ఇవ్వడం జరిగిందన్నారు. జ్వరం వచ్చిన ముగ్గురికి మలేరియా పరీక్షలు నిర్వహించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టడంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, ఏఎన్ఎం పద్మావతి, మమత, ఆశా వర్కర్ జనని, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమస్యల లోగిళ్లలో నూతన పంచాయతీలు

**-నూతన పంచాయతీల్లో నిధుల కొరతతో ఇబ్బందులు**
**-వసూలు కాని ఇంటిపన్నులు, అరకొర నిధులతో ప్రజల అవస్థలు**

*మరిపెడ,జూలై30,ప్రభాతవార్త*



500జనాభా కలిగిన తండాలను నూతన గ్రామపంచాయతీలుగా మార్చాలనే దశాబ్దాల కలను నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకే దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హామిలకే పరిమితమైంది తప్పా నూతన పంచాయతీల ఏర్పా టుకు నోచు కోలేదు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత సిఎం కేసిఆర్ నూతన పంచాయతీల ఏర్పా టుకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10,12పంచాయతీలు ఉండగా తండాలు, గూడాలను కలిపి ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్తగా 676పంచాయతీలను ఏర్పాటు చేశారు. అత్య ధికంగా మహబూబాబాద్ జిల్లాలో 461, అత్యల్పంగా ములుగు జిల్లాలో 676పంచాయతీలను ఏర్పాటు చేశారు. మరిపెడ మండలంలో గతంలో 24గ్రామపంచాయతీలు ఉండగా నూతనంగా 24పంచాయతీలను ఏర్పాటు చేయగా మొత్తం 44పంచా యతీలను ఏర్పాటు చేశారు. వీటికి సరిపడా నిధులు లేక పోవడంతో గ్రామ ప్రజలతో పాటు తండావాసులు సతమతమవుతున్నారు. కనీసం పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం నుండి నిధులు తక్కువగా రావడంతో గ్రామాల అభివృద్ధి సమృద్ధిగా సాగక సమస్యల లోగిళ్లలో ప్రజలు సతమత మవుతున్నారు. మా తండాల్లో మా రాజ్యం, మా గూడాల్లో మా రాజ్యం అనే నినాదాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారం చేశారని అనడంలో అతిశయోక్తి లేదు. నూతన పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండడం వలన నిధులు తక్కువగా రావడంతో అభివృద్ధి కుంటుపడుతుందని చెప్ప వచ్చు. త్వరలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాత టీఆర్ఎస్ సర్పంచ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సర్పంచ్ పదవికి పోటీ పడు తున్నారు. చిన్నచిన్న గ్రామపంచాయతీల్లో నువ్వా నేనా అనే రీతిలో పంచాయతీ పోరు హోరాహోరిగా సాగనుంది.

## గ్యాస్ రాయితీ రాక ఇబ్బందులు

*పరకాల,జూలై 30, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ఫలాలు చాలా మందికి అందటం లేదు. గృహజ్యోతి పథకంలో భాగంగా రూ.500లకే వంట గ్యాస్ సరఫరా చేస్తామని ప్రకటించారు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు తమ ఖాతాలలో డబ్బులు జయ కాలేదని బ్యాంకుల చుట్టూ గ్యాస్ ఏజన్సీల చుట్టూ తిరుగుతున్నారు. వాస్తవానికి గ్యాస్ తీసుకున్న వారం 10రోజులలో లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావాల్సి ఉంది.పరకాల మున్సిపల్,మండలంలోని 10 గ్రామ పంచా యతీలలో రూ.500గ్యాస్ సిలిండర్ సబ్సిడీ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పురపాలక సంఘం,మండల అభివృద్ధి కార్యాలయంలో ఇప్ప టికి రెండు దఫాలు దరఖాస్తు చేశామని అధికారులు స్పందించి తమ ఖాతా లలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని లబ్దిదారులు కోరతున్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ చేనేత కార్మికుల దర్నా

*గంగాధర ప్రభాతవార్త...*



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని పవర్‌లూం కార్మికులు ,అనుబంధ సంఘాల ఆద్వర్యంలో మంగళవారం కురిక్యాల గ్రామం వద్ద జగిత్యాల కరీంనగర్ ప్రధానరహాదారిపై దర్నా నిర్వహించారు.గత 6 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతన్నామన్నారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల గర్శకుర్తి ,రంగారావుపల్లి,ఉప్పరమల్యాల చేనేత కర్మికులు అందరు దర్నాకు దిగినట్లు పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిస్కరించాలని కోరారు.పోలీసులు జోక్యం చేసుకొని దర్నా విరమింపచేశారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మద్దతు తెలిపారు.ఈ దర్నా కార్యక్రమంలో చేనేత సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## రెండవ విడత రుణ మాఫీతో రైతుల సంబరాలు

### ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షించిన రైతులు

*గంగాధర ప్రభాతవార్త...*



తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ మంగళవారం విడుదల కావడంతో రైతులకు ఆనందం విల్లువిసింది. రైతు వేదికల్లో సంబరాలు జరుపుకున్నారు. సీట్లు పంచుకున్నారు. కాంగ్రేస్ శ్రేణులు రైతు సంబరాల్లో పాల్గొని రైతులకు మరింత ఉత్సాహాన్ని నింపారు. రైతులందరితో కలిసి ముఖ్యమంత్రి సందేశాన్ని ఎల్ఇడీ ద్వారా రైతువేదికల్లో వీక్షించారు.ఈకార్యక్రమంలో గంగాధర కాంగ్రేస్ పార్టి మండల అధ్యక్షులు పురుమల్ల మనోహర్,వ్యవసాయశాఖ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## పేరు మార్పిడి జరిగిందంటూ పిర్యాదుపై కేసు నమోదు

*గంగాధర ప్రభాతవార్త...*

గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి వారసత్వం తప్పుడు మార్పిడి చేశారంటూ ఇచిన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిట్లు గంగాధర ఎస్సై కిరణ్‌రెడ్డి తెలిపారు.వివరాల ప్రకారంగా కడార్ల వెంకటాచారి అను అతని తండ్రి ఆగయ్య చనిపోగ వారసత్వంగా తనకు తన తమ్ముడు కడార్ల సత్యనారాయణకు చెందవలసిన ఇంటిని ఉద్దేశ పూర్వకంగా కడార్ల సత్యనారాయణ పేరుమీదకి 2018లో మార్పిడి చేసుకున్నట్లు ఎంక్వయిరీ చేయడంతో వాస్తవాన్ని గుర్తించి మోసపూరితంగా కడార్ల సత్యనారాణపేరు మీదకు మార్చుకున్నందుకు పనులు చేసిన గ్రామ పంచాయితీ సెక్రటరీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త** : మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ ఇ.శివ కుమార్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మంగళ వారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు ఆరేపల్లి మోహన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎండి.తాజోద్దీన్, రమాస్వామి, నారాయణ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## తొమ్మిదవ సారిగా రక్తదానం చేసిన గోవులకొండ శ్రీనివాస్

*చొప్పదండి ప్రభాతవార్త:*



కరీంగనర్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసర సమయంలో రక్తం అవసరం కాగా, చొప్పదండి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవులకొండ శ్రీనివాస్ ఫోన్ ద్వారా విషయం తెల్సుకుని తన బి పాజిటివ్ రక్తాన్ని 9వ సారిగా డోనెట్ చేసి విలువైన ప్రాణాలను కాపాడారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సందర్భంగా బ్లడ్ డోనేషన్ మోటివేటర్ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్ లయన్ గొల్లపల్లి నరేష్, రక్తదాత గోవులకొండ శ్రీనివాస్‌ను అభినందించారు. అలాగే ప్రతి ఒక్క యువుకుడు మూడు నెలలకు, పెళ్లిరోజులు, పుట్టినరోజుల సందర్భంగా కూడా స్వచ్చందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని నరేష్ కోరారు.

## పంచాయతీ కార్మికుల అరెస్టు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*




సమస్యల సాధనకై హైద్రాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు తరలివెళ్తున్న గంభీరావుపేట మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులు మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టె చేశారు. పంచాయతీ పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు ఇన్సూరెన్సు కల్పించాలని నెల నెల ఒక్కటవ తారీఖున జీతాలు చెల్లించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు హైద్రాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు వెళ్లే క్రమంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైన సానుకూలంగా స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో మండల పారిశుద్ధ్య కార్మికుల అధ్యక్షులు షాదుల్లా, ఉపాధ్యక్షులు పంజాగౌడ్, కోశాధికారి బిక్షపతి, టేకుమల్ల రవిలతో పాటు పటువురు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మిగితా అధికారులు ఎక్కడ? మీరే వచ్చారు

### అధికారులను నిలదీసిన గ్రామస్థులు

### తూతూ మంత్రంగా పౌరహక్కుల దినోత్సవం

**మానకొండూర్, ప్రభాతవార్త** : మానకొండూర్ దళితుల పట్ల వివక్షత చూపవద్దని, అన్ని వర్గాల ప్రజలతో సమావేశం ఏర్పరిచి ప్రజలందరు కలిసిమెలిసి ఉండాలని అవగాహన కల్పించవలసిన పలు శాఖల అధికారులు ఎక్కడ ? అని రెవెన్యూ అధికారిని, గ్రామ ప్రత్యేక అధికారిపై దళితులు అసహనం వ్యక్తం చేస్తూ నిలదీసిన సంఘటన మానకొండూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆర్ఐ ప్రవీణ్, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ సుస్మితరెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో దళితులపట్ల వివక్షత, రెండుగ్లాసుల పద్ధతిని విడనాలడాలని వచ్చిన అధికారులు అవగాహన కల్పిస్తుండగానే, గ్రామంలో దళితులపట్ల ఇతర వర్గాల ప్రజలు వివక్షత చూపుతున్నారని ఇటీవల దేవాలయంలో హనుమాన్ మాల దరించిన సమయంలో దళితుల పట్ల సహ:పంక్తి భోజనంవద్ద వవక్షత చూపారని అధికారులకు చెప్పినప్పటికీ వారిమాటలు పట్టించుకోకుండా కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నిర్వహించి ముగించారు. ఇంత మాత్రానికి కార్యక్రమం ఎందుకు నిర్వహించారో అంటూ రెవెన్యూ అధికారుల అవగాహన లోపమా. అధికారుల నిర్లక్ష్యమో తెలియదుకాని కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా ముగించారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు దళితులు కోరుతున్నారు.



# చొప్పదండి వార్త

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో సీలింగ్ ఫ్యాన్లు అందజేత

*చొప్పదండి ప్రభాతవార్త:*




మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆద్వర్యంలో పదివేల రూపాయల విలువ గల ఆరు సీలింగ్ ఫ్యాన్లను లయన్ జిల్లా 320 జి అడ్మినిస్ట్రేటర్ లయన్ ఎమ్ ఎల్ఎన్ రెడ్డి సహకారంతో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వాటి కొరకు చొప్పదండి లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్టు తన వంతు పాత్ర పోషిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు మహేశుని మల్లేశం, ఎస్‌విడిజి మోర భద్రేశం, సెక్రటరీ మామిడి రాజేష్‌పవర్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు కిషోర్, ప్రోగ్రాం చైర్మెన్ లయన్ పెద్ది లక్ష్మికాంతం, కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్‌వల్లాల క్రిష్ణహరి, లయన్ సభ్యులు దూస రాము, తాటిపెల్లి శివకుమార్, ఉఉపాధ్యా యులు సముద్రాల అంజయ్య, శ్రీదర్, సురేందర్, శ్రీవాణి, శారద, ఉమాదేవి, మల్లికార్జున్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

## ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలు

*చొప్పదండి ప్రభాతవార్త:*




పట్టణంలోని ఎన్‌టిఆర్ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆద్వర్యంలో లయన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా 150 మంఇకి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు మహేశుని మల్లేశం, ఎస్‌విడిజి మోర భద్రేశం, జిల్లా అడ్మినిస్ట్రేటర్ ఎమ్‌ఎల్ఎన్ రెడ్డి, సెక్రటరీ మామిడి రాజేష్‌పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, ప్రోగ్రాం చైర్మెన్ లయన్ గుండ్ల శంకర్, కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ వల్లాల క్రిష్ణహరి, చింతల రవి, లయన్ సభ్యులు పెద్ది లక్ష్మికాంతం,దూస రాము, సింహచలం ప్రభాకారచార్యులు, తాటిపెల్లి శివకుమార్, పట్టణ ప్రజలు పాల్గోన్నారు.

## ఘనంగా షాకాంబరి వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**గంభీరావుపేట మండల కేంద్రంలోని అచ్చయస్వామి ఆలయంలో శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి షాకాబరి వేడుకలు మంగళ వారం ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. షాకాంబరి వేడుకలను పురస్క రించుకుని అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మహిళలలతో పాటు ఆర్యవైశ్య సంఘ నాయులు బచ్చు కృష్ణమూర్తి గుప్త, బచ్చ నాగరాజుగుప్త, అయిత రమేష్‌గుప్త, బొందుగుల అంజనేయులు గుప్తలతో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

### ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ కీలకమైందని,ఆ దశలో విద్యార్థులు పట్టుదలతో ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌కె రెసిడెన్సి లో నవ్య గర్ల్స్ జూనియర్ కాలేజి ఆధ్వర్యంలో ప్రారంభ్ 24 ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంకు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని ముఖ్యంగా విద్యార్థి దశలోనే మత్తు బానిస అవుతారని వాటికి దూరంగా ఉండాలని,మత్తు వాడడం వల్ల శరీరంలో మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు.ఉన్నత విద్య కోసం వెళ్లేందుకు ఇంటర్మీడియట్ కోర్స్ కీలకమని అన్నారు.రానున్న రోజుల్లో పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించాలని కోరారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో నవ్య గర్ల్స్ జూనియర్ కళాశాల యాజమాన్యం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆర్టీసి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలు

### ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు,గ్రామస్తులు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ అనేక గ్రామాలకు ఆర్టీసి బస్సు వెళ్లకపోవడంతో ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని పొందలేకపోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల మండలంలోని అనంతరం, గుట్రాజ్‌పల్లి,గంగాపూర్ ఇప్పటికీ బస్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్టీసి బస్సు గత ఐదు సంవత్సరాలు తరబడి ఆపివేయడంతో ఆయా గ్రామాల నుండి జగిత్యాలకు చదువుకోవడానికి వచ్చే విద్యార్థులు,ఆసుపత్రి చికిత్సలకు ,నిత్యావసర సరుకులకు తదితర అవసర నిమిత్తం వచ్చే ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్ సౌకర్యాన్ని మహిళలు వినియోగించు కోలేకపోతున్నారు.ప్రైవేట్ వాహనాలలో ప్రయాణిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు స్పందించి అనంతరం, గుట్రాజ్‌పల్లి,గంగాపూర్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎరుకుల కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి,

### మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతికి వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీ మోతె గ్రామంలోని ఎరుకుల కులస్తులు శాసనసభ్యుడు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి,ఎరుకుల కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తుల సంక్షేమానికి ప్రాధాన్యం కల్పించాలని వినతపత్రాన్ని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌కు సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు లోన్స్ పెంచడం,పందుల పెంపకం కోసం 5 ఎకరాల ల్యాండ్,నిరుద్యోగ భృతి,ఎస్టీ కార్పొరేషన్ నిధులు,పందులను తీసివేస్తే ప్రత్యామ్నాయ భరోసా,ఎరుకుల కులస్తుల్లోని గ్రాడ్యుయేట్,పోస్టు గ్రాడ్యుయేట్‌లను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉపాధి తదితర అంశాలను వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎరుకుల కుల సంఘ అధ్యక్షుడు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రతి మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా వచ్చిన సానిటేషన్ సమస్యను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.శానిటేషన్ సంబంధించిన సమస్యలు ఉంటే నేరుగా ఆఫీసులో వచ్చి కంప్లైంట్ చేయగలరని కోరారు.పట్టణ ప్రజలకు మున్సిపల్‌కు సంబంధించి ఏ సమస్య ఉన్నా వచ్చి ప్రతి మంగళవారం ఉదయం 10.30 నుండి 12.30 గంటల వరకు పిర్యాదు ఇయ్యవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్ని శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# రిజిస్ట్రేషన్ కార్యాలయానికి విద్యుత్ కట్

*వేములవాడ, ప్రభాతవార్త.*

వేములవాడ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి విద్యుత్ శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. కొన్ని నెలలుగా వాడుకున్న విద్యుత్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దాదాపు రూ.2లక్షల 53వేల రూపాయల బకాయిలు ఉండటంతో ఎన్నో సార్లు చెప్పి న్పటికీ బకాయిలు కట్టకపోవడంతో విద్యుత్ సరఫరా కట్ చేశామని విద్యుత్ అధికారులు తెలిపారు. దీంతో కార్యాలయంలో కొద్ది సేపు రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. జనరేటర్ సహాయంతో రిజిస్ట్రేషన్లను కొనసాగించారు.

# కొత్తపేటలో ఎంపిపిఎస్ పాఠశాలలో ఆషాడమాసం గోరింటాకు సంబరాలు

*ఎండపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో మంగళవారం రోజున ఎంపిపిఎస్ పాఠశాలలో 22 నుండి 29 వరకు



శిక్షా-సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా రోజువారి కార్యక్రమంలో నిర్వహించబడ్డాయి.శనివారం రోజున ఆషాడ మాసం సందర్భంగా పిల్లలకు గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మంగళవారం రోజున పిఎం పోషన్ తిథి భోజనంలో భాగంగా తాజా మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు,విద్యార్థులకు అరటిపండు పంచడం జరిగింది.అదే రోజు ఆషాడ మాసం పండుగ జరుపుకునే బోనాల పండుగను ఘనంగా



పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎఫ్ సూర్యకుమారి,ఉపాధ్యాయురాలు,జి.శ్రీనివాస్,జి.తిరుపతి,అంగన్వాడీ టీచర్ అమరవకొండ రమాదేవి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూమి అక్రమణ పై ఆందోళన

### -పోలీస్‌స్టేషన్ మెట్లెక్కిన దళిత కుటుంబాలు

### -న్యాయం చేయాలని వేడుకోలు

*కోనరావుపేట,ప్రభాతవార్త:*

తమ అధీనంలో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు అక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని,తమకు న్యాయం చేయాలని దళిత కుటుంబాలు పోలీస్‌స్టేషన్ మెట్లెక్కిన సంఘటన కోనరావుపేటలో మంగళవారం చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన చీటి రామచంద్రరావుకు దళితులు జీతం ఉండి సేలందించినందుకు గ్రామంలోని సర్వే నెంబర్ 18-బి-1-1-1లోని ఎకరంన్నర భూమిని సుమారు వందల ఏళ్ల క్రితమే వారికి ఇచ్చాడు.అప్పటి నుంచి ఆ భూమిని గ్రామానికి చెందిన 117 దళిత కుటుంబాల ఆధీనంలో ఉంది. ఇటీవల గ్రామానికి చెందిన తిక్కల పోశయ్య మరికొందరు సదరు చీటి రామచంద్రరావు వారసుడు అశోక్‌రావు దగ్గర కొనుగోలు చేశామంటూ చదును చేయిస్తున్నారు. దీంతో దళిత కుటుంబాలు తమ ఆధీనంలో ఉన్న భూమి అని అడ్డుకోవడంతో పోశయ్యాయ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న దళితులు 150 మంది వరకు పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చి తమకు న్యాయం చేయాలని ఎస్సై అంజనేయులును కోరినట్లు మారుపాక శంకర్,బొడ్డు రాములు, నర్సయ్య,బ ఎచ్చయ్య, లచ్చయ్యలతో పాటు పలువురు ఉన్నారు.



# సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌కు స్పందన

### - స్మశానవాటికను పరిశుభ్రం చేయించిన కమీషనర్

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణలోని గోదావరినదీ తీరంలోని స్మశాన వాటిక అపరిశుభ్రంగా ఉందని చివరి మజీలీ కూడ అపరిశుభ్రంగా ఉంచుతారా అంటూ సామాజిక మాధ్యమాల్లో డిసిసి అధికార ప్రతినిధి మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ పోస్టింగ్ పెట్టడంతో వెంటనే స్పందించిన మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి మంగళవారం మున్సిపల్ సిబ్బందితో స్మశానవాటికను శుభ్రం చేసి అక్కడున్న అపరిశుభ్రతను తొలగించారు. వర్షాకాలం కావటంతో గత కొద్ది రోజుల నుండి స్మశాన వాటికలోని అపరిశుభ్రతను పారిశుద్య



సిబ్బంది తొలగించక పోవటంతో అక్కడ చెత్తాచెదారం పేరుకపోయి దుర్వాసన వెదల్లుతుంది. కాగా మంథని ప్రాంత ప్రజలు చివరి మజిలి కూడ మరణిచిన వారిని సాగనంపే పరిస్థితి లేదని పరిశుభ్రతపైన పట్టింపు లేని మున్సిపాలిటి అంటూ సామాజిక మాద్యమంలో పోస్టింగ్‌లు పెట్టడటంతో ఉన్నతాధికారులతో పాటు మున్సిపల్ కమీషనర్ వెంటనే స్పందించారు. ఈ సమస్యపై సామాజిక మాద్యంలో పోస్టింగ్‌లు పెట్టిన డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ మాటా్లడుతూ మంథని పట్టణంలో అత్యాదునిక స్మశాన వాటికను రూ.5కోట్లతో నిర్మించటానికి మంత్రి శ్రీదర్‌బాబు స్నేహితులు ముందుకు రాగా వారికి కావల్సిన స్థలాన్ని ఇవ్వటంలో మున్సిపాలిటి ఇంత



వరకు ముందుకు రాలేదని గోదావరి తీరంలోని పాత ఫంక్షన్ హాల్ ప్రాంతాన్ని మరికొంత స్థలాన్ని తీసుకుని స్మశాన వాటిక నిర్మాణం కోసం ట్రస్టు వారికి అప్పగిస్తే బాగుంటుందని దీనితో మంథనిలో ఆదునిక స్మశాన వాటిక నిర్మాణం అవుతుందని ఆయన తెలిపారు. అదేవిదంగా తాను పెట్టిన పోస్టింగ్‌కు స్పందించి స్మశానవాటికను తన సిబ్బంది ద్వార శుభ్రపరిచిన మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునస్వామికి, మున్సిపల్ సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతులు లేని వాటర్ ప్లాంట్లపైన పట్టింపు లేని అధికారులు

### - వాటర్‌ప్లాంట్లపైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఏలాంటి అనుమతులు లేకుండా నాణ్యతా లోపంతో వాటర్‌ప్లాంట్లను నడిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వాటర్‌ప్లాంట్ల యజమానులపైన అధికారులు చర్యలు తీసుకోవటం కాని కనీసం తనిఖీలు కాని చేపట్టక పోవటంతో కలుషిత నీటిని సేవించి ప్రజలు ఆనారోగ్యం పాలవుతున్నారు. మంథని పట్టణంలో 8 వాటర్ ప్లాంట్లు ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండి నిర్వహిస్తున్నను ప్రభుత్వ అధికారులు పట్టించుకోవటం లేదు. ఈ వాటర్ ప్లాంట్లలో మినరల్ వాటర్ పేరుతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే విధంగా కెమికల్స్ వాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటర్‌ప్లాంట్లలో పరిశుభ్రత పాటించకుండా వాటర్ క్యాన్లను శుభ్రం చేయకుండా పాకురు పట్టిన క్యాన్లతోనీటిని సరఫరా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా జిల్లాలో ఎక్కడా లేనివిధంగా అధిక దరలకు నీటిని విక్రయించటమే కాకుండ వాటర్ బాటిళ్లను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. మంథని పట్టణంలోని వాటర్ ప్లాంట్లపైన సంబంధిత అధికారుల నియంత్రణ లేకపోవటంతో వారిది ఇష్టారాజ్యంగా తయారై ప్రజలను దోచుకోవటంతో పాటు వారి ప్రాణాలతతో చెలగాటం ఆడుతున్నారని మంథని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో ఈ నీటినని తాగటం ద్వార ప్రజలు సీజనల్ వ్యాదుల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా మంథని పట్టణంలోని శ్రీరామ వాటర్ ప్లాంటుతో పాటు మరో 8 వాటర్‌ప్లాంట్లలో పరిశుభ్రత లేకుండా కలుషిత నీటిని మినరల్ వాటర్‌గా విక్రయిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వాటర్ ప్లాంట్లను ఉన్నతాధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న వాటిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాగా ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి మంథని పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న వాటర్‌ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# మంథనిలో ఘనంగా బాబా తాజోద్దీన్ ఉరుసు గంధం మహోత్సవం

మంథని - ప్రభాతవార్త

బాబా తాజోద్దీన్ రహామతుల్లా ఆలే నాగపూర్ వారి 102వ ఉరుసు గంధం మహోత్సవాన్ని మంథని బాబా తాజోద్దీన్ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పీరిల జెండా లైన్ గడ్డలో గందం చాదర్ ఫాతిహా నిర్వహించి ఊరేగింపుగా



గాంధీచౌక్‌లోని సభాస్థలికి చేరుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం మంథని బస్‌డిపో వరకు ఉరుసు గందం ఉరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపి ఎస్ఎం ఇబ్రహీంహుసేనీ, హపీజ్ ఖరి హజ్రత్ మౌలానా అల్లం సహబ్‌ఖతిబ్, ఇమామ్ జామామసీదు మంథని, తాజోద్దీన్ సేవా సమితి ఫౌండర్ హజ్రత్ ఆలీ, అధ్యక్షుడు బి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఖాజామేయినోద్దీన్, ఎం.శ్రీనివాస్, కార్యదర్శులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

### - సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ - ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని రైతుల కళ్లల్లో ఆనందం చూడటానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మగళవారం



రెండవ విడుత రైతు రణమాఫి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొని రైతులకు చెక్కులను అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస పార్టీ ఎన్నికల సమయంలో వరంగల్‌డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రైతులకు రూ.2లక్షల రుణమాఫిని అందించటం జరిగిందన్నారు. మానిఫెస్టోకమిటి చైర్మన్ మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో నేడు రైతులకు రుణమాఫి దక్కిందన్నారు. రెండవ విడుత రూ.1.50 రుణమాఫి జరిగిందని ఆగస్టు 15నాటికి రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఐటి మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ అధి కారులు, వివిధ మండలాల ప్రజాప్రతినిదులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తనయుని జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కుమారుడు గోపికృష్ణ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి క్రీడాకారులకు టీ షర్ట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాగర్ రెడ్డి మాట్లాడుతూ... ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మండల మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చొప్పరి రాజయ్య, గొడుగు అయిలయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్యారాణి అన్నారు. రామగుండం డివిజన్ గణేష్ నగర్, ద్వారకా నగర్‌లో సెక్టార్ మీటింగ్ సందర్భంగా జిల్లా మహిళా



సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అంగన్‌వాడి కేంద్రం అంటే ప్రతి మహిళకు పుట్టినిల్లు వంటిదని తెలుపుతూ అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 100, 112, 1098, 104, 155209 వినియోగించుకోవాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందరూ వినియోగించుకోవాలని, ప్రభుత్వ పథకాల పట్ల అందరికీ అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు శరీన్, విష్ణు ప్రియ, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు రాజీవ్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్ హైస్కూల్‌లో 1999-2000 విద్యా సంవత్సరంలో 10వ




తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. 25 సంవత్సరాల తరువాత 32 మంది పూర్వ విద్యార్థులు ఏకమై అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆట పాటతో ఉదయం నుంచి సాయంత్రం వరకు గడిపారు. పాఠశాల కరస్పాండెంట్ కైవకంటి సరోత్తమరెడ్డి లక్ష్మి దంపతులను, జీవశాస్త్ర బోధకులు కె.భాగ్యలక్ష్మిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు నక్క నరేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పులి శ్రీనివాస్ రెడ్డి, ఆవుల సారయ్య, డి.రమేష్, సార్ల పుష్పలత, ఎన్.రమాదేవి తదితరులున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# నేడు సదరం స్లాట్ బుకింగ్

## డిఆర్‌డిఓ ఆర్.రవీందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం నేడు బుధవారం ఉదయం 11.35గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కలిక సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు ఇంతకు మునుపే మీ సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన మొబైల్ నెంబర్‌కు డిపార్ట్‌మెంట్ ద్వారా క్యాంప్ యొక్క వివరాలు మెసేజ్ ద్వారా వస్తాయని, ఆ మొబైల్ ఫోన్ తప్పనిసరి క్యాంప్‌కు తీసుకొని రావాలని డిఆర్‌డిఓ రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# విశ్వబ్రాహ్మణులకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అసెంబ్లీ సమావేశాల్లో చర్చల సందర్భంగా విశ్వబ్రాహ్మణుల కులదైవమైన శ్రీపోతులూరి వీరబ్రహ్మంగారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వబ్రాహ్మణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆ సంఘం నాయకుడు వంగల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా బ్యానర్లు కట్టి నిరసన తెలిపారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సమాజం పట్ల రేవంత్ రెడ్డికి చిన్నచూపు తగదని హితవు పలికారు. రాష్ట్రంలో ఉన్న విశ్వబ్రాహ్మణులు ఏకమైతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పేదాక ఆందోళనలు కొనసాగిస్తామని శ్రీకాంత్ హెచ్చరించారు.

# శ్రీ ధర్మ శాస్త్ర గోశాలపై విచారణ జరిపించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ పట్టణం మార్కండేయకాలనీలోని మున్సిపల్ నర్సరీ



పక్కన నిర్వహిస్తున్న శ్రీ ధర్మ శాస్త్ర గోశాలపై విచారణ జరిపించాలని పట్టణానికి చెందిన బిఆర్ఎస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఎస్ఐ శ్రావణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశాడు. గోవులను రక్షించాల్సిన నిర్వాహకులు గోశాల నుంచి గోవులను ఉచితంగా రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం ఇవ్వాల్సి ఉండగా, గోవులను అమ్ముకుంటున్నారని అనుమానం కలుగుతుందని, గోశాల నిర్వహణపై విచారణ జరిపించాలని ఎస్ఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు,ప్రజలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో మంగళవారం రోజున పౌరహక్కుల దినోత్సవం తహసీల్దార్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ



అంటరానితనం,అస్పృశ్యత,కుల నిర్మూలన,దళితులపై వివక్ష చూపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరైనా కులం పేరుతో,జాతి పేరుతో వివక్షత చూపిస్తే తమకు ఫిర్యాదు చేయాలని వారు అన్నారు.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకొని గ్రామాల్లో అందరూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్,ఆర్ఐ సందీప్‌రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివపల్లెలో పౌరహక్కుల దినోత్సవం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో మంగళవారం తహసీల్దార్ స్వర్ణ



పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో దళితులపై వివక్ష చూపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని కుల మతాలకతీతంగా ఐక్యంగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిఆర్ఐ లతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

## - ఎం వి ఐ శ్రీనివాస్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

బస్ డ్రైవర్‌లు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, కోరుట్ల మోటార్




వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మెట్‌పల్లి ఆర్టీసీ డిపోలో మేనేజర్ దేవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమాద రహిత వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఎం వి ఐ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణలో బస్ డ్రైవర్ల అనుభవం ముఖ్యమని, విధి నిర్వహణలో డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదమని అన్నారు. డిపో మేనేజర్ దేవరాజ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ అనుభవజ్ఞులైన డ్రైవర్లు ఉండడంతో ప్రమాదాల రేటు తక్కువగా ఉందన్నారు. ప్రమాదరహిత డిపోగా సిబ్బంది సహకారంతో మార్చుతామన్నారు. అనంతరం 19 సంవత్సరాల పైబడి విధులు నిర్వహిస్తున్న ఉత్తమ డ్రైవర్లు ఎంఎ రెడ్డి. ఎల్బి రావు, రవీందర్‌తో పాటు ఉత్తమ సిబ్బందిలను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, మెకానికల్ సూపర్వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిజిటి కెమిస్ట్రీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో పిజిటి కెమిస్ట్రీ పోస్టు ఖాళీ ఉందని ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టుకు ఎంఎస్‌సి, బిఇడి అర్హత కలిగి ఉండాలని, ఉత్సాహవంతులు, ఆసక్తి, అర్హత గల యువతీ, యువకులు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో నేడు మోడల్ స్కూల్ అండ్ కాలేజీకి హాజరు కావాలని కోరారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు డెమో క్లాసులను నిర్వహించడం జరుగుతుందని, ఈ డెమో క్లాసుల్లో ప్రతిభ ఆధారంగా ఈ పోస్టుకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

# కార్పొరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- చీర్లవంచ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్**

**వేములవాడ, ప్రభాతవార్త:** కార్పొరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం వేములవాడ మండలం చీర్లవంచ ఆర్అండ్ఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని ప్రశ్నించారు. ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తనిఖీలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి తదితరులున్నారు.





# కట్టుదిట్టంగా రెవెన్యూ అధికారులు విధులు నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రెవెన్యూ అధికారులు విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ రామగుండం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు, భూసేకరణ, వివిధ సర్టిఫికేట్ల జారీ మొదలగు అంశాలపై రివ్యూ నిర్వహించారు. మండలంలోని తహశీల్దార్‌కార్యాలయంలో పని చేస్తున్న కార్యాలయ సిబ్బంది విధులు, కార్యాలయ రికార్డులు, పెండింగ్ ధరణి దరఖాస్తులు, ప్రజావాణి, సిఎంఓ కార్యాలయ దరఖాస్తులు, మెసేజ్‌ల ద్వారా జారీ చేసే వివిధ సర్టిఫికేట్లు మొదలగు అంశాల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రామగుండం తహశీల్దార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణిప్రవీణ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బిసి డిక్లరేషన్ అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పేర్కొన్నారు. బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా పిలుపు మేరకు బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కలెక్టర్‌కు వినతిపత్రం శ్రావణి అందించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేసి రాష్ట్రంలో ఎక్కువశాతం ఉన్న బిసిలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, ఆడా సర్పంచ్ పాయల్ శరత్, ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షులు లాలామున్న, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మక్కన్న, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దయాకర్, బిజెవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్, మండల పట్టణ అధ్యక్షులు జిల్లా మండల పదాధికారులు, వివిధ మోర్చా అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కానరాని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ

**- బడ్జెట్‌లో బీసీలకు కాంగ్రెస్ మొండి చేయి**

**- రూ.9వేల 200 కోట్లిచ్చి రేవంత్ రెడ్డి అన్యాయం చేశారు**

**- కలెక్టరేట్ ఎదుట బిజెపి నిరసన**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆచరణలో సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీ కానరావడం లేదని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ముందు నిరసన చేపట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజలను దొంగ హామీలతో మభ్య పెట్టిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగే అర్హత లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ రాష్ట ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో సైతం బిసిలకు కేవలం రూ.9వేల 200 కోట్లు మాత్రమే కేటాయించి అవమానించిందని ఆరోపించారు. 42శాతానికి బిసి రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని, 50వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ చేశారు.

**కుల గణనపై గళమెత్తుతాం...** ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలలోపే కుల గణన చేసి, బిసి కమిషన్ నివేదిక ఆధారంగా బిసిలకు రిజర్వేషన్లు పెంచుతామని ప్రగల్భాలు పలికి కాంగ్రెస్ నాయకులు బిసిలకు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కుల గణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా గళమెత్తుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

**చేప పిల్లల పంపిణీలో రూ.100 కోట్ల అవినీతి...** ర్యాంకేత సంబంధం లేకుండా ఆరు నెలలోపే ఫీజు రియంబర్స్‌మెంట్, ఉద్యోగాల భర్తీకి అర్హత లేకుండా చేస్తామని దొంగ హామీలెందుకు ఇచ్చినట్లు దుయ్యబట్టారు. మత్స్య సంఘాలకు చేప పిల్లలు పంపిణీ చయకుండా, బిడ్లు ఆహ్వానించి రూ.వంద కోట్ల అవినీతికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపినట్లు అర్థమవుతుందని అన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వ కర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్ని కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గానీ, కనీసం క్యాబినేట్‌లో నిర్ణయాలు గానీ తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నిరసనలో రాష్ట కార్యవర్గ సభ్యుడు శీలారపు పర్వతాలు, బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, మేరుగు హనుమంతు గౌడ్, ఆరుముళ్ల పోశం, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, కందుల పోశం, శంకర్, గుడ్ల సతీష్, గాదాసి సతీష్, కుక్క వంశీ, సోడాబాబు, పిట్ట భాస్కర్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పిన పెనుముప్పు.. మందుపాతరలను నిర్వీర్యం చేసిన పోలీసులు

**- దండకారణ్యంలో అడుగడుగున.. ప్రమాదాలే**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఎక్కడ జరగకుండా పోలీసులు చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులలో స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు, డిఆర్జి బలగాలు, బాంబ్ స్క్వాడ్ బలగాలు అనువనువున దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నారు. అందులో భాగంగానే మంగళవారం నాడు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కుట్రు, బెద్రే రహదారిలోని అంబేలి కల్వర్టు సమీపంలో మావోయిస్టు నక్సల్స్ అమర్చిన మందు పాతరలను పోలీసు బలగాలు గుర్తించి, బాంబ్ స్క్వాడ్ సహకారంతో మందుపాతరలను నిర్వీర్యం చేయడంతో పోలీసుల ప్రాణాలకు పెనుముప్పు తప్పింది. గత వారం రోజులుగా బీజాపూర్, సుక్మా, దంతెవాడ, బస్తర్ దండకారణ్య ప్రాంతంలో మావోయిస్టుల ఎత్తులకు పోలీస్ అధికారులు పైఎత్తులు వేస్తూ, ఆపరేషన్ కగార్‌ను తీవ్రతరం చేయడంతో.. దండకారణ్యం దడదడలాడిపోతుంది. చత్తీస్‌ఘడ్ దండకారణ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టులు బంద్ పిలుపు ఇవ్వడంతో పోలీస్ బలగాలు మరింత అప్రమత్తమయ్యాయి. మావోయిస్టుల కార్యకలాపాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసు బలగాలు పెద్ద ఎత్తున కుంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. నక్సల్స్ లక్ష్యంగా దాడులకు సమాయత్తం అవుతున్నారు. సామాన్యులు.. పోలీసు అధికారులు తరచు రాకపోకలు కొనసాగించే ప్రాంతాలలో మావోయిస్టులు మందుపాతరలు అమర్చే ప్రమాదాలను పసిగట్టిన పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. బీజాపూర్‌లో బిడిఎస్ బృందం మందుపాతరలను నిర్వీర్యం చేస్తూ ముందుకు సాగుతున్నారు. మావోయిస్టులు అమర్చిన మందుపాతరను కమాండ్ స్విచ్ సిస్టం ద్వారా మందు పాతర అమర్చినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మందు పాతరలను గుర్తించిన అనంతరమే బలగాలు ముందుకు సాగుతున్నాయి. మావోయిస్టు బలగాలు సంస్మరణ వారోత్సవాలు ఎలాగైన జరపాలనే పట్టుదలతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, పోలీసుల దృష్టిని ఇతర ప్రాంతాలవైపు మరల్చుతూ, ఎత్తైన కొండ ప్రాంతాలలో గిరిజనుల సహకారంతో వారోత్సవాలు నిర్వహించడానికి వ్యూహాలు రచించినట్లు తెలుస్తుంది. మావోయిస్టుల వారోత్సవాలలో భాగంగా పోలీసుల రాకపోకలను గమనిస్తూ, మావోయిస్టులు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. సరిహద్దు ప్రాంతాల రహదారులలో వచ్చిపోయే వాహనాలను పోలీస్ భద్రత బలగాలు పూర్తి స్థాయిలో సోదాలు చేసి, వదిలిపెడుతున్నారు. దండకారణ్యంలో ఆగష్టు 3వరకు ఎప్పుడు, ఎక్కడ ఏం జరుగుతుందోనన్న భయంతో ఆదివాసీలు బిక్కుబిక్కుమంటున్నారు. ఏటునాగారం, మాహాదేవ్‌పూర్ దళానికి చెందిన ముగ్గురు మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు మావోయిస్టు నేత వెంకటేష్ ఆరోపిస్తుండగా, పట్టుబడ్డ నక్సల్స్‌తో సంస్మరణ వారోత్సవాలకు ఎలాంటి విఘాతం కలుగుతుందోనన్న భయంతో మావోయిస్టులకు కంటిమీద కునుకులేకుండా పోయింది. మందుపాతరల ప్రమదాలను పోలీసులు మొదటి నుండి పసిగడుతునే, ఆరు మాసాలుగా దండకారణ్యంలో అడుగులు వేస్తున్నారు.





# కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి

**- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బర్మా, శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బర్మా, శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారంపై రివ్యూ నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఇందులో గత 30 సంవత్సరాల నుంచి అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు, వీవింగ్ మిల్లు మూత పడ్డాక వారి యొక్క సమస్యలు, వారికి రావాల్సిన పట్టా, ఇతర బకాయిల గురించి చర్చించి, పలు సూచనలు చేశారు. ఆర్‌డిఓ పెద్దపల్లి గంగయ్య, తహశీల్దార్ అంతర్గాం రమేష్, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ ఎస్.చరణ్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, అభివృద్ధి అధికారి చేనేత, జౌలి శాఖ కె.శ్రీకాంత్ రెడ్డి, బర్మా శ్రీలంక కాందిశీకులు ప్రతినిధులు జె.రామారావు, రవీందర్, స్థానిక కార్మిక యూనియన్ ప్రతినిధి నరసింహా, సంబంధిత అధికారులు తదితరులున్నారు.